# హక్కులు, చట్టాలు తెలుసుకుందాం

## సాధికారత సాధిద్దాం



# హక్కులు, చట్టాలు తెలుసుకుందాం
# సాధికారత సాధిద్దాం

హక్కులు, చట్టాలు తెలుసుకుందాం

సాధికారత సాధిద్దాం

తొలి ముద్రణ : జనవరి, 2019

కాపీలకు : భూమిక ఉమెన్స్ కలెక్టివ్
హెచ్.ఐ.జి. II, బ్లాక్ : 8,
ఫ్లాట్ 1, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్ - 44
ఫోన్ : 040 - 27660173

లేఅవుట్, కవర్ పేజీ డిజైన్ &
ముద్రణ : కళ్యాణి గ్రాఫిక్స్
చిక్కడపల్లి, హైదరాబాద్ - 20
మొబైల్ : 9493386871

# ముందు మాట

స్త్రీలు పిల్లల అంశాల మీద పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ భూమిక ఉమెన్స్ కలెక్టివ్. 1994 సొసైటీగా రిజిస్టర్ అయిన భూమిక, 2006లో సమస్యల్లో ఉన్న స్త్రీల కోసం ఒక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. సలహా, సమాచారం ఇవ్వడం, బాధిత మహిళకు కౌన్సిలింగ్‌తో పాటు న్యాయ సహాయం అందించడం, అందుబాటులో ఉన్న సపోర్ట్ సెంటర్స్‌తో అనుసంధానించడం భూమిక ముఖ్య ఉద్దేశ్యం. హెల్ప్‌లైన్‌కి కాల్ చేసి సహాయం కోరిన మహిళలకు వారి వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత పోలీస్ స్టేషన్‌ల వారితో సంప్రదించడం, సఖి సెంటర్లకు రిఫర్ చేయడం చేస్తాము. వారికి డైరెక్ట్ కౌన్సిలింగ్ అవసరమైతే, వారి కోరిక మేరకు వారిని మహిళా పోలీస్ స్టేషన్లలో ఉన్న భూమిక సపోర్ట్ సెంటర్‌లకి, పంపించడం జరుగుతుంది. అక్కడ వారికి అవసరమైన అన్ని సహాయాలు అందేలా ప్రయత్నం జరుగుతుంది.

ఈ పుస్తకంలో స్త్రీలు – చట్టాలు, వారి సహాయార్థం ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు నడుపుతున్న సహాయ సంస్థల వివరాలు పొందుపరిచాం. అలాగే భూమిక ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో నడుస్తున్న సపోర్ట్ సెంటర్ల వివరాలు, అడ్రసులు, ఫోన్ నెంబర్లతో సహా వివరించాము. స్త్రీలు, పిల్లల అంశాల మీద పనిచేస్తున్న వారందరికీ ఈ చిన్ని పుస్తకం ఉపయోగపడుతుందని భావిస్తున్నాము. మీ స్పందనని తెలియచేయాల్సిందిగా కోరుతున్నాం.

ఇట్లు
కొండవీటి సత్యవతి

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | గృహహింస నిరోధక చట్టం 2005 | 5-15 |
| 2. | పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013 | 16-19 |
| 3. | నేర సంబంధ న్యాయ (సవరణ) చట్టం - 2013 | 20-21 |
| 4. | లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ చట్టం - 2012 | 22-23 |
| 5. | మహిళలు, పిల్లల కోసం భూమిక ఆధ్వర్యంలో నడుస్తున్న సపోర్ట్ సెంటర్స్ | 24-31 |
| 6. | సఖి కేంద్రం / వన్ స్టాప్ సెంటర్ | 32-33 |
| 7. | సఖి - వన్ స్టాప్ సెంటర్ వివరాలు - తెలంగాణ | 34-38 |
| 8. | సఖి - వన్ స్టాప్ సెంటర్ వివరాలు - ఆంధ్రప్రదేశ్ | 39-40 |
| 9. | స్వధార్ హోమ్‌ల వివరాలు | 41-44 |
| 10. | ట్రాఫికింగ్ బాధిత స్త్రీల కోసం నడుస్తున్న ఉజ్వల హోమ్స్ | 44-45 |
| 11. | 181-మహిళా హెల్ప్‌లైన్ | 46 |
| 12. | చైల్డ్ లైన్ - 1098 | 46 |
| 13. | భరోసా సెంటర్ | 47 |
| 14. | అంకురం సపోర్ట్ సెంటర్ | 47 |
| 15. | తెలంగాణాలో షీటీమ్స్ మహిళలకు, బాలికలకు అందించే సేవలు | 48 |
| 16. | వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ కోసం జరిగే "మానవ అక్రమ రవాణా" కేసులను పరిశోధించే పోలీసు అధికారులకు ప్రామాణిక మార్గదర్శకాలు | 49-52 |

# గృహహింస నిరోధక చట్టం 2005

**భారతీయ సమాజంలో కుటుంబానికి చాలా ప్రముఖమైన స్థానం ఉంది. ఉమ్మడి కుటుంబాల స్థానే వృష్టి కుటుంబాలు లేదా న్యూక్లియర్ కుటుంబాలు వచ్చాయి. ఉమ్మడి కుటుంబాలలో మహిళలు ఎన్నో ఆంక్షలను, అడ్డంకులను ఎదుర్కోవాల్సి వచ్చేది. వ్యక్తి స్వేచ్ఛకి అవకాశం వుండేది కాదు. స్త్రీల ఆకాంక్షలకు, ఆలోచనలకు విలువ ఉండకపోగా వారి మీద వివిధ స్థాయిల్లో హింస అమలవుతుండేది. పెళ్ళయి, పుట్టి పెరిగిన ఇంటిని వదిలిపెట్టి, అత్తింట అడుగుపెట్టిన కోడలికి ఆరళ్ళు స్వాగతం చెప్పేవి. ఇంటి గుట్టు బయట పెట్టకూడదంటూ అత్తింట, ఎన్ని బాధలు పడ్డా మౌనంగా భరించాలి తప్ప ఎవరికీ చెప్పకోకూడదని, ఇంటి నాలుగు గోడల మధ్య జరిగేవన్నీ వ్యక్తిగతమైనవని, భార్యని దండించే హక్కు భర్తకున్నదని ప్రచారం చెయ్యడం సర్వసామాన్యం. ఆడపిల్ల అత్తింటికి వెళ్ళేముందు ఇలాంటి నీతుల్ని బోధించి పంపడం సంప్రదాయమైంది. అందుకే భర్త తిట్టినా, కొట్టినా, సంసారం పట్టించుకోకపోయినా భార్య మౌనంగా భరిస్తుంది. కుటుంబంలో ఎంత భయంకరమైన హింస జరిగినా, తన ప్రాణాలకు ముప్ప ఏర్పడినా సరే స్త్రీలు బయటకు రాకుండా హింసను అనుభవిస్తుంటారు.**

కుటుంబాల్లో జరిగే హింసని నేరంగా గుర్తించాలని, దానికోసం ఒక చట్టం చేయాలని మహిళా సంఘాలు ఎప్పటినుండో కోరుతున్నాయి. దానికోసం ఉద్యమాలు చేసారు. వీటి ఫలితంగానే మొట్టమొదటిసారి ప్రభుత్వం గృహహింసని నేరంగా గుర్తించి గృహ హింస నిరోధక చట్టం 2005 ని తీసుకొచ్చింది. జమ్ము కాశ్మీర్ తప్ప దేశమంతా ఈ చట్టం పరిధిలోకి వస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసిన వాళ్ళను దండించడం కాకుండా బాధితులకు (స్త్రీలకు) ఉపశమనం కల్పించే దిశగా ఈ చట్టం ఏర్పడింది.

తన కుటుంబానికి సంబంధించినవారు, తన కుటుంబం లోని మగవారు (భర్త/బావ/మరిది/అన్నదమ్ములు/మామ/కొడుకు/అల్లుడు/తండ్రి) జరిపే ఎటువంటి హింసనుంచైనా మహిళలకు రక్షణ కల్పించేందుకు ఈ చట్టం ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ చట్టం మహిళలకు ఎక్కడైతే రక్షణ కొరవడిందో, తను ఎక్కడైతే హింసకు గురవుతుందో అక్కడినుంచే చట్టం సహాయంతో పోరాటం సాగించే హక్కు కల్పించింది. అంటే స్త్రీకి స్థానబలం కల్పించింది. ఇది గొప్ప వెసులుబాటు.

ఇది ఒక సివిల్ చట్టం అయినప్పటికీ పకడ్బందీ అమలుకోసం నేరన్యాయవ్యవస్థకు అమలు బాధ్యత పొందుపరచడమైంది. వైవాహిక జీవితంలో అంటే సున్నితమైన బాంధవ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీస్ పాత్ర పరిమితం చేస్తూ మెజిస్ట్రేట్ కుటుంబ పెద్దగా ఆ భర్తకు / మగవారికి సంబంధించి జరిగిన తప్పును ఎత్తిచూపి సరిదిద్దుకోమని సూచించి, భార్యా పిల్లల్ని, తల్లిని / స్త్రీని సరిగ్గా చూసుకోమని ఆజ్ఞాపించి – అట్టి ఉత్తర్వులు అమలు పరచని పక్షంలో రక్షణ ఉత్తర్వుల ధిక్కారాన్ని మాత్రం నేరంగా పరిగణించి – శిక్షించే అధికారం కల్పించింది ఈ చట్టం. ఈ చట్టం ద్వారా మహిళలు మరియు పిల్లలు (18 సం॥లలోపు) లబ్ధిదారులు.

**కుటుంబ హింస అంటే...**

ఒక వ్యక్తితో కుటుంబ సంబంధంలో ఉండి అతని వల్ల హింసకు గురవడం కుటుంబ హింస కిందికి వస్తుంది.

ఈ హింస చాలా రకాలుగా ఉంటుంది. మహిళలు రోజువారీ జీవితంలో అనేక హింసల్ని ఎదుర్కొంటూ వుంటారు. అవేమిటంటే–

శారీరక హింస – అంటే శరీరానికి నొప్పి, హాని, గాయం చెయ్యడం, ప్రాణాలకు హాని తలపెట్టడం, కొట్టడం, తన్నడం, నెట్టడం. అనగా శరీరానికి హాని, నష్టం కలిగించే చర్యలన్నీ శారీరక హింస కిందికి వస్తాయి.

లైంగిక హింస – అంటే బలవంతంగా సంభోగానికి ప్రయత్నించడం, ఆమెకు ఇష్టం లేకుండా లైంగిక సంబంధానికి బలవంతపెట్టడం, ఆమె గౌరవానికి భంగం కలిగించే లైంగిక చర్యలు అన్నీ లైంగిక హింస కిందకి వస్తాయి.

మాటల, భావోద్రేక హింస లేదా మానసిక హింస – అంటే అవమానకరంగా మాట్లాడటం, హేళన చేయడం, చిన్న బుచ్చడం, పిల్లలు పుట్టలేదని నిందించడం, మగపిల్లాడిని కనలేదని వేధించడం, బాధితురాలికి ఇష్టమైన వ్యక్తుల్ని శారీరకంగా హింసి స్తానని అదేపనిగా బెదిరించడం ఇవన్నీ మానసిక హింస కిందకు వస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆమె మనసును నొప్పిస్తూ, క్షోభకు గురి చెయ్యడం.

ఆర్థిక హింస – ఆర్థికమంటే డబ్బు లేదా వనరులు. కుటుంబ నిర్వహణకు అవసరమైన డబ్బు భార్యకివ్వకపోవడం, చట్టప్రకారం హక్కుగా పొందిన వాటిమీద ఆమెకు హక్కు లేకుండా చెయ్యడం, అంటే సాంప్రదాయంకానీ, కోర్టు ఉత్తర్వుల ద్వారా గానీ ఆమెకు చెందిన నగదు, వనరులను ఆమెకు దక్కకుండా చెయ్యడం, స్త్రీ ధనం దక్కకుండా చెయ్యడం, ఇంటి అద్దె చెల్లించకపోవడం, ఇంటి నుంచి గెంటివేయడం, ఆమె ఆదాయాన్ని గుంజుకోవడమేకాక అదనపు కట్నం తెమ్మంటూ వేధించడం ఇవన్నీ కూడా ఆర్థిక హింస లేదా వేధింపుల కిందకు వస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే మహిళలు/పిల్లలకు సంబంధించి ఆ కుటుంబంలో మగవారి ద్వారా జరిగే ఎలాంటి మానవ హక్కుల

ఉల్లంఘన అయినా కూడా గృహ హింస అవుతుంది. భర్తే కాకుండా ఇతర సంబంధీకుల ద్వారా జరిగే హింస కూడా గృహహింసే అవుతుంది.

## గృహహింస నిరోధక చట్టం కింద మహిళలకు రక్షణ చేకూర్చే సంస్థలు

కుటుంబంలో శారీరక, మానసిక, లైంగిక, భావోద్వేగ లేక ఆర్థిక వేధింపులకు గురయ్యే మహిళలకు రక్షణ చేకూర్చడానికి ఈ చట్టం చక్కని ఏర్పాట్లు చేస్తూ తత్‌సంబంధిత అధికారులకు ఉత్తర్వులను జారీ చేసింది. బాధిత మహిళలకి అవసరమైన సంస్థలు, సహాయం చేసే సంస్థలూ, వ్యక్తులూ వున్నారు. వీరు రక్షణాధికారులు, సర్వీస్ ప్రొవైడర్లు, షెల్టర్ హోమ్స్, కౌన్సిలర్‌లు, పోలీసులు. గృహహింసను అనుభవిస్తున్న స్త్రీలు ఈ సంస్థలూ, వ్యక్తుల ద్వారా ఉపశమనం పొందవచ్చు.

**రక్షణాధికారులు (పి.ఒ) :** గృహహింస నిరోధక చట్టం సక్రమంగా అమలవ్వడంలో ముఖ్య పాత్ర పోషించేది రక్షణాధికారులే. బాధితులను రక్షించాల్సిన వాళ్ళు కాబట్టి రక్షణాధికారులని వీరిని పిలుస్తున్నారు.

బాధితురాలికి తప్పనిసరిగా చట్టపరమైన సహాయం గురించి ఉచిత న్యాయసేవలు, ఆర్థిక సహాయం గురించి, పిల్లల కస్టడి గురించి, ఆశ్రయం అందించే సంస్థల గురించి, వైద్యసహాయం గురించి, ఇతర సేవలను గురించి సమాచారం పొందే హక్కు ఉంది. పై సమాచారాలను బాధితురాలికి అందజేయడం పి.ఓ. ప్రధాన బాధ్యత.

**రక్షణాధికారుల విధులు :** ఏదైనా ఒక ఇంటిలో కుటుంబ హింస జరుగుతున్నట్లు లేదా జరిగే ప్రమాదం ఉన్నట్లు బాధితురాలి నుండి గానీ మరే ఇతర వ్యక్తి నుండి గానీ నిర్దిష్టమైన సమాచారాన్ని రాత పూర్వకంగా కానీ, మాట ద్వారా కానీ అందినపుడు దానిని రక్షణాధికారి తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి.

రాతపూర్వకంగా కాక నోటి మాటగా ఇచ్చిన సమాచారాన్ని రక్షణాధికారి తానే పేపర్‌పై రాసి సమాచారాన్ని ఇచ్చినవారి సంతకం తీసుకోవాలి. వారి వివరాలు తీసుకుని జాగ్రత్త చేయాలి.

ఒకవేళ కుటుంబ హింస జరుగుతున్నట్లు, లేదా జరగబోతున్నట్లు టెలిఫోన్ ద్వారా గానీ, ఇ.మెయిల్ ద్వారా గానీ సమాచారం రక్షణాధికారికి అందినట్లయితే, వెంటనే పోలీసుల సహాయం తీసుకుని సంఘటనా స్థలానికి వెళ్ళి కుటుంబ సంఘటన నివేదిక తయారు చేసి, తగిన ఆదేశాల కోసం వెంటనే మెజిస్ట్రేటు ముందు దాఖలు చేయాలి.

ఈ సమాచార పత్రం కాపీని సమాచారం అందించిన వ్యక్తికి ఉచితంగా ఇవ్వాలి. కుటుంబ హింసకు గురైన బాధితురాలికి ఆమెకు గల హక్కుల గురించి, గృహహింస నిరోధక చట్టంలోని వెసులుబాట్ల గురించి వివరించాలి.

బాధితురాలి శరీరంపై గాయాలు, దెబ్బలు వుంటే వెంటనే ఆమెకు వైద్యపరీక్షలు

జరిపించి, ఆ పరీక్షల నివేదిక కాపీలను కుటుంబ హింస జరిగిన ప్రాంతపు పోలీసు స్టేషనుకు, మేజిస్ట్రేట్‌కు పంపించాలి. ఈ చట్టం క్రింద గుర్తించిన ఆసుపత్రుల వైద్యాధికారులతో మాట్లాడి బాధితురాలికి, ఆమె పిల్లలకు అవసరమైతే వైద్య సదుపాయం ఉచితంగా ఏర్పాటు చేయాలి. ఆసుపత్రులకు వెళ్ళేందుకయ్యే రవాణా ఖర్చులను రక్షణాధికారులే భరించాలి.

బాధితురాలికి అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా రాష్ట్ర న్యాయసేవల సహాయ సంస్థ ద్వారా రక్షణాధికారి ఇప్పించాలి. బాధితురాలు ఆశ్రయం కోరితే ఆమెను, ఆమె పిల్లలను ప్రభుత్వ గుర్తింపు పొందిన షెల్టర్ హోమ్‌లో ఉంచి, ఆ సమాచారాన్ని ఆ ప్రాంత పోలీసు స్టేషన్‌కు, మేజిస్ట్రేట్‌కి రక్షణాధికారి తెలియచెయ్యాలి. షెల్టర్ హోమ్‌కు వెళ్ళేందుకు రవాణా సదుపాయాన్ని కల్పించాలి.

అన్నింటికన్నా ముఖ్యమైనది ఏమిటంటే కుటుంబ హింస సంఘటన జరిగినట్లు సమాచారం అందిన తక్షణం రక్షణాధికారి, చట్టంలో నిర్దేశించిన విధంగా ఫారమ్ 1 లో కుటుంబ హింస సంఘటన నివేదిక (డి.ఐ.ఆర్) ను తయారు చేసి మేజిస్ట్రేటుకు అందజెయ్యాలి. ఈ నివేదిక కాపీలను ఆయా ప్రాంత పోలీస్‌స్టేషన్‌కి, సర్వీస్ ప్రొవైడర్‌కి అందజెయ్యాలి.

ఈ చట్టం క్రింద బాధితురాలు రక్షణ ఉత్తర్వులు కోరితే, నిర్ణీత నమూనా దరఖాస్తును రక్షణాధికారి మేజిస్ట్రేట్ ముందు దాఖలు చెయ్యాలి. అంతేకాదు విధులు నిర్వర్తించడంలో మేజిస్ట్రేటుకు రక్షణాధికారి సహాయంగా వుండాలి. రక్షణాధికారి మేజిస్ట్రేటు నియంత్రణలో, పర్యవేక్షణలో వుండాలి.

మేజిస్ట్రేటు కేసు విచారణకు నిర్దేశించిన తేదీని తెలియచేస్తూ వాది, ప్రతివాదులకు మూడు రోజులు లేదా మేజిస్ట్రేటు చెప్పిన వ్యవధిలో నోటీసులు అందేలా చూడాల్సిన బాధ్యత రక్షణాధికారిదే. ఈ నోటీసులు అందచేసినట్లు ధృవీకరిస్తూ కోర్టుకు ఆధారం పంపించాలి.

కోర్టు ఎక్స్‌పార్టీ ఆదేశాలు చెయ్యదలచి, ఆదేశిస్తే, బాధితురాలు, ప్రతివాది కలిసివుండే ఇంటిని రక్షణాధికారి సందర్శించి అవసరమైన విచారణ జరపాలి. బాధితురాలికి చెందిన వస్తువులను, నగలను, కలిసివున్న ఇల్లును ఆమెకు ఇప్పించాల్సిన బాధ్యత రక్షణాధికారిదే.

మేజిస్ట్రేటు ఆదేశించిన విధంగా, బాధితురాలు తన పిల్లల కస్టడీని పొందేందుకు లేదా ప్రతివాది కస్టడిలో వున్న తన పిల్లలను కలిసేందుకు రక్షణాధికారి సహాయం చెయ్యాలి.

మేజిస్ట్రేటు జారీ చేసే అన్ని ఉత్తర్వులను నివాస హక్కు ఉత్తర్వులు, పిల్లల కస్టడీ

ఉత్తర్వులు, ఆర్థిక ఉపశమనం ఉత్తర్వులు, ఎక్స్‌పార్టీ ఆదేశాలను రక్షణాధికారి అమలు చెయ్యాలి. ఈ విధంగా కుటుంబ హింస నిరోధక చట్టం అమలులో రక్షణాధికారులు ముఖ్యమైన పాత్రను కలిగివున్నారు.

జి.ఓ.ఆర్.టి. నెం. 220, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమశాఖ, తేది. 21.08.2007 ప్రకారం జిల్లా రక్షణ అధికారులకు సహాయ నిమిత్తం ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు కౌన్సిలర్లు (సోషల్ వర్కరు, న్యాయవాది) ఇద్దరు మెసెంజర్లను, ప్రతి జిల్లాయందు నియమించటం జరిగింది. అలాగే ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఒక జూనియర్ అసిస్టెంటును డైరక్టర్ ఆఫీసునందు నియమించడం జరిగింది.

## సర్వీసు ప్రొవైడర్లు:

కుటుంబ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం 2005 అమలులో రక్షణాధికారులకు ఎంత కీలక పాత్ర వుందో ఈ సర్వీస్ ప్రొవైడర్లకు అంతే ముఖ్య భూమిక ఉంది. ఆయా ప్రాంతాలలో పనిచేసే స్వచ్ఛంద సంస్థలు సర్వీస్ ప్రొవైడర్లుగా ప్రభుత్వంలో రిజిష్టర్ చేయించుకోవాలి. మహిళల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం చట్టబద్ధంగా పనిచేసే సంస్థలు ఈ సర్వీస్ ప్రొవైడర్లుగా వుండొచ్చు.

మహిళా సమస్యలపై పనిచేయు 72 స్వచ్ఛంద సేవా సంస్థలను జి.ఓ.యం.ఎస్.నెం. 18, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమశాఖ, తేది. 6.8.2007 సర్వీసు ప్రొవైడర్లుగా ఉచిత సేవలు అందించుటకుగాను రిజిస్టరు చేయటం జరిగింది.

ఆయా ప్రాంతాలలో వుండే సర్వీస్ ప్రొవైడర్లు, బాధితురాలు ఫిర్యాదు చేసినా, వేరెవరైనా సమాచారం అందించినా, లేదా కుటుంబ హింస సంఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో వున్నా, బాధితురాలికి గృహహింస చట్టం ద్వారా ఏ ఏ ఉపశమనాలు పొందవచ్చో వివరించాలి. రక్షణ ఉత్తర్వులు, నివాసపు హక్కు ఉత్తర్వులు, పిల్లల కస్టడి, ఆర్థిక ఉపశమనాలు మొదలగు వాటి గురించి బాధితురాలికి చెప్పి, వీటిల్లో ఏదైనా ఉపశమనం లేదా అన్నీ కూడా కోరవచ్చని వివరించాలి.

కుటుంబ హింసకు గురైన బాధిత మహిళ కోరితే కుటుంబ హింస సంఘటన నివేదిక (డి.ఐ.ఆర్.) ను తయారు చేసి సంబంధిత ప్రాంత మేజిస్ట్రేట్‌కి, రక్షణాధికారికి అందించవచ్చు.

బాధితురాలికి గాయాలు తగిలిన పక్షంలో ఆమెకు వైద్య పరీక్షలు జరిపించి, ఆ నివేదిక కాపీలను రక్షణాధికారికి, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి అందచేయాలి.

బాధితురాలు కోరితే ఆమెకు షెల్టర్ హోమ్‌లో ఆశ్రయం కల్పించి, ఆ సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియచేయాలి. బాధితుల తాత్కాలిక వసతికి, ప్రభుత్వ

సహాయంతో 50 వసతి గృహాలు నడుపబడుచున్నవి.

కుటుంబ హింస జరిగిన ప్రదేశాన్ని, జరిగే ప్రమాదం ఉందన్న ప్రాంతాన్ని, జరుగుతున్న ప్రదేశాన్ని అత్యవసర పరిస్థితిగా పరిగణించి వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి డి.ఐ.ఆర్. ను తయారు చేసి, తక్షణమే తగిన ఆదేశాల కోసం మేజిస్ట్రేట్‌కి అందజేయాలి. ఆ ప్రదేశాన్ని సందర్శించడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, అవసరమైతే స్థానిక పోలీసుల సహాయం తీసుకోవాలి.

గృహహింసను నిరోధించడానికి, బాధితులకు అండగా నిలబడడానికి సర్వీస్ ప్రొవైడర్లు కృషి చెయ్యాలి. ఈ చట్టం కింద వీరు చేసే పనులకు తీసుకొనే చర్యలకు చట్టపరమైన రక్షణ ఉంది. (సె. 100 (హెచ్) ప్రకారం).

రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ సహాయంతో నడుపుతున్న 51 కుటుంబ సలహా కేంద్రాలను గుర్తించి వారి ద్వారా బాధితులకు కుటుంబ సమస్యల పరిష్కారానికి సహాయం అందిస్తున్నాయి.

"ఈ చట్టానికి అనుగుణంగా కుటుంబ హింసను అరికట్టేందుకు సహాయక సంస్థలు, వాటిలోని సభ్యులు సదుద్దేశంతో ఏ పని చేసినా, చేయబోయినా ఆ సంస్థపై, ఆ సంస్థలోని సభ్యులపై ఏవిధమైన దావాలు ప్రాసిక్యూషన్ మరే ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే వీలు లేదు."

**మేజిస్ట్రేటు బాధ్యత**

కుటుంబహింసకు గురైన బాధిత మహిళ నేరుగా మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆమె తరపున రక్షణాధికారి కానీ, సర్వీస్ ప్రొవైడర్లు కానీ దరఖాస్తు చెయ్యొచ్చు. బాధిత మహిళ ఈ చట్టం కింద ఒకటి లేదా అంతకంటె ఎక్కువ ఉపశమనాలు కోరుతూ మేజిస్ట్రేటుకు దరఖాస్తు చేసుకోవడంతో ఈ చట్టం అమలు ప్రారంభమౌతుంది. (సెక్షన్ 12)

గృహహింస నిరోధక చట్టం 2005 కింద మేజిస్ట్రేటు ఈ క్రింద పేర్కొన్న ఉపశమనాలను ఉత్తర్వుల రూపంలో ఇవ్వవచ్చు.

సెక్షన్ 17 కింద ప్రతివాదితో కలిసివున్న ఇంటిలో నివసించే హక్కు

సెక్షన్ 18 కింద రక్షణ ఉత్తర్వులు

సెక్షన్ 19 కింద నివాసపు ఉత్తర్వులు (వేరుగా ఉండేందుకు)

సెక్షన్ 20 కింద ఆర్థిక ఉపశమన ఉత్తర్వులు

సెక్షన్ 21 కింద ఆధీనపు ఉత్తర్వులు అంటే పిల్లల సంరక్షణ ఉత్తర్వులు

సెక్షన్ 22 కింద నష్ట పరిహారం ఉత్తర్వులు

సెక్షన్ 23 కింద బాధితురాలి పరిస్థితిని, అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యవసర

పరిస్థితుల్లో మెజిస్ట్రేట్ సెక్షన్ 18 & 22 ప్రకారం ఇచ్చే ఉత్తర్వులు ఏకపక్షంగా కూడా ఇవ్వవచ్చును.

మేజిస్ట్రేటు ముందు దాఖలు పరిచే దరఖాస్తుతో పాటు కుటుంబ సంఘటన నివేదిక (డి.ఐ.ఆర్.) ను తప్పనిసరిగా జత చేయాలి. ఈ డి.ఐ.ఆర్. రక్షణాధికారి లేదా సర్వీస్ ప్రొవైడర్ల నుండి వచ్చి వుండాలి.

ఈ దరఖాస్తు అందిన వెంటనే బాధితురాలి పరిస్థితి బట్టి ఆమెకు ఏఏ ఉపశమనాలు అందుతాయో వివరించాల్సిన బాధ్యత మేజిస్ట్రేటుదే. కేసు విచారణ తేదీని నిర్ణయిస్తూ మేజిస్ట్రేటు నోటీసులు జారీచేసి, ప్రతివాదికి రెండు రోజుల్లో అందించ వలసిందిగా ఆదేశిస్తూ రక్షణాధికారికి ఇస్తారు. నోటీసులు ప్రతివాదికి అందాయని రక్షణాధికారి ధృవీకరించాలి. అందుకవసరమైన ఆధారాన్ని కోర్టుకు సమర్పించాలి.

కోర్టులో కేసు విచారణ జరుగుతున్న ఏ దశలోనైనా బాధితురాలిని, ప్రతివాదిని లేదా ఇద్దరిని కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని మేజిస్ట్రేటు ఆదేశించవచ్చు. ఇందుకోసం సర్వీస్ ప్రొవైడర్ల వద్ద వుండే అర్హులైన కౌన్సిలర్‌లను కోరవచ్చు. ఈ కౌన్సిలింగ్ చేసే వ్యక్తికి ఇరుపక్షాలతో ఎలాంటి సంబంధమూ ఉండరాదు. కౌన్సిలింగ్ ప్రక్రియ తుది తీర్పు వెలువడే లోపు జరగాలి. (60 రోజులలోపు తుదితీర్పు వెలువడాలి) కౌన్సిలింగ్ ప్రక్రియ కోసం రెండు నెలల వరకు గడువును మేజిస్ట్రేట్ ఇవ్వొచ్చు.

గృహహింస నిరోధక చట్టం సక్రమ అమలు మేజిస్ట్రేటు మీదనే ఆధారపడి వుంది. కుటుంబంలో జరుగుతున్న హింసని ఆపుచేసే ఆదేశం వెంటనే యివ్వగలిగితే బాధిత మహిళ కొంత ఉపశమనం పొందగలుగుతుంది.

ఈ చట్టం కింద చాలా రకాల సంఘటనలని/వేధింపులను కోర్టు నిలుపుదల చేసే అవకాశం ఉంది.

ఫోన్ల ద్వారా, ఉత్తరాల ద్వారా, మానసిక వేదనకు గురిచేయడం లాంటి సంఘటనలను కోర్టు నిలుపుదల చేసే అవకాశం వుంది. అంతే కాదు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 125 ప్రకారం కానీ, ఇతర చట్టాల ప్రకారం కానీ మనోవర్తి మంజూరు అయినప్పటికీ కూడా ఈ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం మనోవర్తిని మంజూరు చేయవచ్చు.

ఇక్కడ ఒక ముఖ్యమైన అంశాన్ని మనం దృష్టిలో ఉంచుకోవాలి. గృహహింస చట్టం ప్రకారం ఫిర్యాదు చేసిన తరువాత బాధితులు వేరే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోరాదని చాలామంది అనుకుంటూ వుంటారు. కానీ అది సరైన ఆలోచన కాదు. ఇప్పటికే అమలులో ఉన్న చట్టాలకి అదనంగా మేలు చేసేది ఈ చట్టం. అందువల్ల బాధిత మహిళలు ఇతర చట్టాలను కూడా ఉపయోగించుకుని చర్యలు తీసుకుంటూ

ఉపశమనాలు పొందవచ్చు. అవి సివిల్ చర్యలు కావచ్చు, క్రిమినల్ చర్యలు కావచ్చు. ముఖ్యంగా బాధితులు గృహహింస చట్టం ప్రకారం ఫిర్యాదు చేసినప్పటికీ ఐపిసి సెక్షన్ 498 (ఏ) ప్రకారం కూడా చర్య తీసుకునే అవకాశం ఉంది.

అంతే కాకుండా గృహహింస నిరోధక చట్టం 2005 ప్రకారం అందుబాటులో ఉన్న ఉపశమనాలని ఈ చట్టం ప్రకారం దాఖలైన దరఖాస్తుల్లోనే కాకుండా ఇతర లీగల్ ప్రొసీడింగ్‌లలో కూడా అడగవచ్చు. (సెక్షన్ 26)

ఉదా : విడాకుల కేసుల్లో, మనోవర్తి కేసుల్లో, సెక్షన్ 498 (ఏ) ఐ.పి.సి. ప్రకారం వున్న కేసుల్లో కూడా ఈ చట్ట ప్రకారం అందుబాటులో ఉన్న ఉపశమనాలను కోరే అవకాశముందని మర్చిపోకూడదు.

గృహహింసకు సంబంధించిన కేసులను మేజిస్ట్రేట్ 60 రోజులలో తీర్పు ఇవ్వాల్సి వుంటుంది. కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల కాపీని వాది/ప్రతివాదులకు సంఘటన జరిగిన పరిధిలోని పోలీసులకి, రక్షణాధికారికి, గృహహింస సంఘటన నివేదిక సమర్పించిన సర్వీస్ ప్రొవైడర్‌కి ఉచితంగా అందచేయాలి.

కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు ఉల్లంఘిస్తే ఏడాది జైలు శిక్ష గాని, రూ. 20000 (ఇరవై వేలు) జరిమానా గాని, రెండింటిని గాని విధించవచ్చు. మరియు రిజిస్ట్రారు (విజిలెన్సు), హైకోర్టు వారు రాష్ట్రంలోని ప్రధాన మరియు జిల్లా సెషన్సు న్యాయమూర్తులను కేవలం గృహ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం క్రింద నమోదు అయిన కేసులను మరియు అత్యవసర కేసులను విచారించుటకు గాను, వారం/పక్షం రోజులలో ప్రత్యేకంగా ఒక రోజు మొత్తం కేటాయించవలసిందిగా సర్క్యులర్ ఆర్.ఒ.సి.నెం. 1246/ఇ1/2009 తేది. 27.08.2009ను జారీ చేయడమైనది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి గృహహింస సంబంధిత కేసులను విచారించుటకు ప్రత్యేకంగా 3 కోర్టులు, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు–1, మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు–3, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు–4 కేటాయించినారు.

## సెషన్స్ కోర్టులో అప్పీలు

గృహహింస చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం మేజిస్ట్రేట్ కోర్టులో వెలువడిన ఉత్తర్వులపై, ఉత్తర్వులు అందిన 30 రోజుల్లోగా సెషన్స్ కోర్టులో అప్పీలు దాఖలు చేసుకోవచ్చు. అయితే కొంతమంది ప్రతివాదులు సెషన్స్ కోర్టులో అప్పీలు చేసుకోకుండా నేరుగా హైకోర్టులో రిట్ దరఖాస్తును దాఖలు చేసి, మేజిస్ట్రేటు ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతున్నారు. దీనివల్ల బాధిత మహిళలు తీవ్ర ఇబ్బందులకు లోనై, హైకోర్టు దాకా వెళ్ళాల్సిన పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నారు.

సెషన్స్ కోర్టులో అప్పీలు చేసుకునే వీలున్నప్పటికీ హైకోర్టుకు వెళ్ళడం గురించి ఢిల్లీ హైకోర్టు మాయాదేవి అనే మహిళ కేసులో ఒక మంచి పద్ధతిని ప్రవేశపెట్టింది.

ఈ కేసులో ఏం జరిగిందంటే – మాయాదేవి అనే ఆమె నివాస ఉత్తర్వుల కోసం మేజిస్ట్రేటు కోర్టులో దరఖాస్తు దాఖలు చేసింది. ప్రధాన దరఖాస్తు పరిష్కారం అయ్యేవరకు ఆమెను భర్తతో కలిసివుండే భాగస్వామ్య గృహం నుండి తొలగించకూడదని మేజిస్ట్రేట్ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసాడు. ప్రతివాది ఈ ఉత్తర్వులని సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టులోనే సవాలు చెయ్యొచ్చు. లేదా సెషన్స్ కోర్టులో అప్పీల్ దాఖలు చేయవచ్చు. ఈ రెండు చెయ్యకుండా ప్రతివాది రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం హైకోర్టులో రిట్ వేసాడు. ఈ దరఖాస్తును విచారించిన ఢిల్లీ హైకోర్టు, అప్పీలు దాఖలు చేసే విషయంలో అవలంబించాల్సిన పద్ధతులను నిర్ధారించింది.

ప్రతివాది వేసిన రిట్ పిటీషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఈ విధంగా వ్యాఖ్యానించింది. "మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులకి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ఉపశమనాలని కోరాలంటే 30 రోజుల్లోగా సెషన్స్ కోర్టుకు అప్పీలు చేసుకోవాలని సె. 29 ప్రకారం వుంది. దాన్ని పూర్తి చేసుకోకుండా ప్రతివాది నేరుగా హైకోర్టులో సవాల్ చేసాడు. చట్టం ద్వారా ప్రత్యామ్నాయాలు వున్నప్పుడు వాటిని పూర్తిచేసుకున్న తర్వాతనే హైకోర్టుకి రావాలి తప్ప అవి పూర్తి చేసుకోకుండా హైకోర్టుకు రాకూడదు. అది సరైంది కాదు. (మాయాదేవి వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎన్.సి.టి. ఢిల్లీ మను / చ.ఈ. / 8716 / 2007)"

బాధిత మహిళల్ని మరింత బాధించడానికి ప్రతివాదులు హైకోర్టుకి వెళతారు. ఈ తీర్పు ద్వారా ఢిల్లీ హైకోర్టు ఒక మంచి పద్ధతిని అమలులో పెట్టింది. ప్రతివాది క్రింది కోర్టులో ప్రత్యామ్నాయ ఉపశమనాలని పూర్తి చేయకముందే హైకోర్టుకు వెళ్ళకుండా ఈ తీర్పు ఉపకరిస్తుంది.

### గృహహింస నిరోధక చట్టం 2005 లో పోలీసుల పాత్ర ఏమిటి?

ఈ చట్టం సివిల్ చట్టం కాబట్టి దీని అమలులో పోలీసుల పాత్ర నామమాత్రమే. అయితే బాధిత మహిళ ఫిర్యాదు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్‌కి వస్తే, సెక్షన్ 5 ప్రకారం డి.వి. చట్టం ద్వారా ఆమెకు దొరికే ఉపశమనాల గురించి పోలీసులు ఆమెకు వివరించాలి.

సర్వీస్ ప్రొవైడర్లు ఆమెకు సేవలందిస్తారని, లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయం అందుతుందని, అది ఆమె హక్కని వివరించాలి. గృహహింస చట్టం క్రింద దొరికే ఉపశమనాలే కాక 498 (ఏ) కింద కూడా కేసుపెట్టొచ్చని బాధితురాలికి వివరించాలి. కుటుంబ హింస సంఘటన జరిగిన ప్రాంతాన్ని చూసేందుకు వెళ్ళే రక్షణాధికారి కోరితే వారితోపాటు పోలీసులూ వెళ్ళాలి. నిందితులు ఏవైనా ఆయుధాలు ఉపయోగిస్తే వాటిని స్వాధీనం చేసుకోవాలి.

ముఖ్యంగా కోర్టు జారీ చేసిన ఉత్తర్వులని ప్రతివాది అమలు పరచకపోయినా,

ఉల్లంఘించినా అది నేరమవుతుంది. ఈ అంశాన్ని బాధితురాలు కోర్టు దృష్టికి గానీ, పోలీసుల దృష్టికి గానీ తేవాల్సి వుంటుంది.

మేజిస్ట్రేట్ జారీచేసే అన్ని ఆదేశాలను ముఖ్యంగా నివాసపు హక్కు రక్షణ హక్కులను అమలు చేయడంలో బాధితురాలికి సహాయం చేయాలని కోర్టు ఆదేశిస్తే పోలీసులు తప్పకుండా సహకరించాలి.

ఈ చట్టంలోని సెక్షన్ 19 (5), 19 (7) ప్రకారం బాధితురాలి ఇంటి నుండి ప్రతివాదిని ఖాళీ చేయించడంలోనూ, బాధితురాలి ఇంటి వాటాకి ప్రతివాదిగాని, అతని తరపునవారు గాని ప్రవేశించకుండా కోర్టు ఆదేశించినా, కలిసివున్న ఇంటిని (షేర్డ్‌హౌస్) ను అమ్మివేయకుండా ఆదేశాలు జారీ అయినా, వీటిని అమలు చేయడంలో పోలీసులు సహకరించాలి.

**నేరము - శిక్ష :** సెక్షన్ 31 కింద విచారణ అనంతరం మేజిస్ట్రేట్ ఇచ్చిన రక్షణ ఉత్తర్వును గాని, ఇతర ఉత్తర్వులను గాని ప్రతివాది అమలు పరచనట్లయితే అట్టి ప్రతివాదికి నేరం చేసినట్లుగా నిర్ధారించి ఒక సంవత్సరం జైలు శిక్ష రూ. 20,000/- జరిమానా లేదా రెండూ కూడా విధించవచ్చును. ఇట్టి విచారణ నిమిత్తం బాధితురాలు (పిటిషనర్) ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా పోలీసులు ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ చేసి చార్జ్‌షీట్ చేయాలి. లేదా బాధితురాలు నేరుగా మేజిస్ట్రేట్‌కు రక్షణ ఉత్తర్వులు అమలు కాలేదని ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకు సంబంధించి బాధితురాలి (పిటిషనర్) సాక్ష్యం ఒక్కటి మాత్రమే చాలు అని చట్టం చెబుతుంది. (సెక్షన్ 32 (2))

జి.ఓ. యం.యస్. నెం. 28, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమశాఖ, తేది. 4.7.03 ద్వారా వరకట్న మరణం పొందిన బాధితురాలి తల్లిదండ్రులకు న్యాయ సంబంధిత పోరాట ఖర్చుల కొరకు రూ.25,000లు మంజూరు చేయుటకు అవకాశం కల్పించబడినది. ఒకవేళ వరకట్న చావు బాధితురాలికి ఆడపిల్ల ఉన్నచో రూ. 25000/-లు ఆ బాలిక పేరు మీద బ్యాంకులో జమ చేసి, ఆ బాలికకు 20 సం॥ల వయస్సు వచ్చిన తరువాత, తీసుకొనుటకు అవకాశం కల్పించబడినది.

**ముగింపు :** మన దేశ న్యాయ చరిత్రలోనే మొట్టమొదటి సారి కుటుంబ హింసంటే ఏమిటి? అది ఎన్ని రకాలుగా, ఎంత తీవ్రంగా వుంటుందో నిర్వచిస్తూ, అలాంటి నిత్యహింసల కొలుముల్లో కాలుతున్న మహిళల రక్షణ కోసం తయారుచేయబడిన చట్టం, గృహహింస నిరోధక చట్టం 2005, బాధిత మహిళలను రక్షించడానికి చక్కటి ఏర్పాటును కల్పించిన చట్టం. రక్షణాధికారి, సర్వీస్ ప్రొవైడర్‌లు, వసతి గృహాలు, కోర్టులు, పోలీసులు - ఈ వ్యవస్థలన్నీ బాధిత మహిళకి అండగా, ఆదుకునే విధంగా వుండాలన్నది చట్టం ముఖ్యోద్దేశ్యం. జండర్ స్పృహతో పనిచేసే సంస్థలు ముఖ్య భూమిక పోషించడం వల్ల జండర్ సెన్సిటివిటీతో తయారైన అద్భుతమైన చట్టం.

అయితే ఇంత మంచి చట్టం అమలులోకి వచ్చి పదేళ్ళు దాటిపోతున్నా దీని అమలు

తీరు అనుకున్నంత ఆశాజనకంగా లేదని ప్రతి సంవత్సరం విడుదలయ్యే స్త్రీల మీద నేరాల చిట్టా, నేషనల్ క్రైమ్ రిపోర్ట్ నివేదిక స్పష్టం చేస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో రక్షణాధికారుల నియామకం కూడా జరగలేదు.

కొన్ని రాష్ట్రాల్లో సర్వీస్ ప్రొవైడర్లు లేరు. కోర్టులు 60 రోజుల్లో తీర్పులివ్వడం లేదు. ఇచ్చిన తీర్పుల్లో హైకోర్టులు స్టేలు ఇవ్వడమో, కొట్టి వేయడమో జరుగుతోంది. రక్షణాధికారుల చుట్టూ లాయర్లు చేరి బాధిత మహిళల్ని సమస్యల సుడిగుండంలోకి నెట్టేస్తున్నారు.

"జెండర్ స్పృహ" తో తయారైన ఓ అపురూప చట్టాన్ని "జెండర్ సెన్సిటివిటీ" లేని వ్యవస్థలు, సంస్థలు హింసలో మగ్గుతున్న మహిళలకు అక్కరకు రాకుండా చేస్తున్నారని చెప్పడానికి ఇటీవల విడుదలైన జాతీయ నేరాల నివేదిక ఒక నిదర్శనం.

రాజకీయ నాయకులకు, పరిపాలనా వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు, మీడియాకు, పోలీసులకు, జండర్ సెన్సిటివిటి లోపించడం వల్లే కుటుంబ హింస బాధిత స్త్రీల కష్టాలు, కడగండ్లు వారికి అర్థమవ్వని పరిస్థితి వుంది.

ఈ పరిస్థితి మారాలి. కుటుంబ హింస ఎంత భయంకరంగా ఉంటుందో ప్రభుత్వ నిర్వచనాలే చెబుతున్నాయి. కాబట్టి ఈ అంశం వారి వారి ప్రధాన అజెండాలోకి రావాలి. అందరూ ఈ విషయమై మాట్లాడాలి. అప్పుడే ఈ చట్టం పకడ్బందీగా అమలవుతుంది. మహిళలపై కుటుంబ హింస నేరాలు తగ్గుముఖం పడతాయని ఆశిద్దాం.



# పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013

**పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు నిరోధించటం, ఫిర్యాదుల పరిష్కారం కోసం ఈ చట్టాన్ని తెచ్చారు. దీనిని అమలుపరిచే బాధ్యతను సంస్థ/కార్యాలయపు యజమాని లేదా అధికారితో బాటు జిల్లా మేజిస్ట్రేటు, అదనపు మేజిస్ట్రేటు లేదా కలెక్టరు కానీ లేదా డిప్యూటీ కలెక్టరులపై ఉంచటమైంది.**

**ఈ** చట్ట ప్రకారం 'ఉద్యోగి' అనే పదం ఒక పని ప్రదేశంలో శాశ్వతంగా గానీ, తాత్కాలికంగా కానీ, దినసరి కూలీగా కానీ, ఎలా పని చేస్తున్నా అందరికీ వర్తిస్తుంది. అలా పనిచేసే స్త్రీ ఆ సంస్థచే నియమించబడకుండా ఎవరైనా ఏజెంటు, కాంట్రాక్టరు వంటివారిచేత నియమించబడ్డా కూడా 'ఉద్యోగి' క్రిందకే వస్తారు. సహ ఉద్యోగి, కాంట్రాక్టు ఉద్యోగి, ప్రొబేషనరు, ట్రయినీ, అప్రెంటీసు వంటి పేర్లతో ఎలా పిలిచినా వారంతా ఉద్యోగుల కిందకే వస్తారు.

'యజమాని' (ఎంప్లాయర్) అంటే ఏ ప్రభుత్వ శాఖ కానీ, ప్రభుత్వరంగ సంస్థ కానీ, స్థానిక ప్రభుత్వానికి సంబంధించి కానీ, సహకార సంస్థ కానీ, విద్యాసంస్థ కానీ, పరిశ్రమకు సంబంధించి కానీ, వాటి ముఖ్య కార్యాలయం కానీ, ఏ బ్రాంచి అయినా లేదా ఏ పని ప్రదేశమయినా అక్కడి ముఖ్య అధికారి, మేనేజిమెంటు, బోర్డు వంటివి అన్నీ దీనికిందికి వస్తాయి. ఏ పని ప్రదేశంలో పనిచేసేవారయినా ఈ చట్ట పరిధిలోకి వస్తారు.

అసంఘటిత రంగ పనిప్రదేశం అంటే వ్యక్తిగతంగా ఒక వ్యక్తి నడిపే సంస్థ, వస్తువుల తయారీ, అమ్మకం వంటి ఏరకమయిన సేవలందించే వాటితో సంబంధమున్నదైనా, పదిమంది కంటే తక్కువ పనివారున్న సంస్థ కూడా ఈ చట్టం కిందికి వస్తుంది.

ఇతర పరిస్థితులతో బాటుగా క్రింది విధంగా లైంగికపరమైన ఉద్దేశ్యంతో ఏం జరిగినా అది కూడా లైంగికవేధింపు క్రిందికి వస్తుంది. (అ) తన పనిలో ప్రాధాన్యత కల్పించేటట్లు చేస్తానని భ్రమ పెట్టడం (ఆ) తన పనిలో తక్కువ స్థాయి పని కల్పించేటట్లు బెదిరింపుగా వ్యక్తీకరించటం (ఇ) ఉద్యోగిని ఉద్యోగం యొక్క ప్రస్తుత లేదా వర్తమానస్థాయిపై ప్రభావం చూపటం (ఈ) ఉద్యోగిని చేసే పనిలో జోక్యం చేసుకొని సాన్నిహిత్యం నెరపటం లేదా పనిపై వేధించటం, తదితరాలు (ఉ) ఆమె ఆరోగ్యం, రక్షణలపై ప్రభావం చూపేట్లుగా బాధలకు గురిచేయటం వంటివన్నీ పని ప్రదేశంలో వేధింపుల క్రిందకే వస్తాయి.

ఈ చట్టం ప్రకారం ప్రతి యజమాని రాతపూర్వక ఉత్తర్వులతో 'అంతర్గత ఫిర్యాదుల కమిటి' పేరుతో లైంగిక వేధింపుల నిరోధానికి పని ప్రదేశంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. ఒక సంస్థ కార్యాలయం, పరిశ్రమ వంటివి అనేక ప్రదేశాలలో హెడ్ ఆఫీసు, బ్రాంచి యూనిట్ వంటివి వేరువేరు చోట్ల ఏర్పాటు చేసిన పక్షంలో ప్రతిచోటా ఈ కమిటీని ఏర్పాటు చేయాలి.

ప్రతి కమిటీలోనూ ప్రిసైడింగ్ అధికారిగా అక్కడ పనిచేసే స్త్రీని నియమించాలి. ఒకవేళ ఆ యూనిట్‌లో ప్రిసైడింగ్ అధికారిగా నియమించదగ్గ మహిళ లేని పక్షంలో అదే సంస్థకు చెందిన ఇతర యూనిట్‌లో ఉన్న మహిళను నియమించవచ్చు. ఒకవేళ ఇతర యూనిట్లలో కూడా అందుకు అర్హమైన మహిళ దొరకని పక్షంలో దగ్గరలోని ఇతర ఉద్యోగినిని/కార్మికురాలిని నియమించాలి. ఈ ప్రిసైడింగ్ అధికారితోబాటు అక్కడి ఉద్యోగులలో స్త్రీల సమస్యలపట్ల అంకితభావం ఉన్న లేదా సమాజ సేవారంగ అనుభవం ఉన్న లేదా న్యాయశాస్త్రం తెలిసిన స్త్రీలను ఇద్దరిని కమిటి సభ్యులుగా నియమించాలి. ప్రభుత్వేతర రంగ సంస్థలనుంచి లేదా మహిళా సంఘాలకు సంబంధించి కూడా ఒకరిని నియమించాలి. వీరికి నిర్దేశించిన ఫీజు, అలవెన్సులు చెల్లించాలి. ఈ కమిటీలలో కనీసం సగం మంది స్త్రీలే సభ్యులుగా ఉండాలి. ఈ కమిటీ మూడు సంవత్సరాలు పనిచేస్తుంది. తర్వాత కొత్త కమిటీని ఎన్నుకుంటారు. ఈ సభ్యులు ఎవరూ ఏవిధమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారై ఉండకూడదు. ఒకవేళ అనంతరకాలంలో వారు ఈ రకమైన నేరారోపణలు ఎదుర్కొన్న పక్షంలో వారిని తీసివేసి కొత్తవారిని ఎంపిక చేసుకోవాలి.

ఒకవేళ పదిమంది కంటే తక్కువ పనిచేసేవారున్న చోటయితే, అటువంటివాటికి జిల్లాస్థాయిలోని అధికారి ఆధ్వర్యంలో 'స్థానిక ఫిర్యాదుల కమిటీ' ఏర్పాటవుతుంది. జిల్లాస్థాయి అధికారి ప్రతి మండలం, గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో ఈ కమిటి బ్రాంచీలను ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలు పనిప్రదేశాలలో స్త్రీలపై జరిగే వేధింపులను గురించిన ఫిర్యాదులు స్వీకరించి వాటిని ఏడురోజులలోగా విచారణకై 'స్థానిక ఫిర్యాదుల కమిటీ'కి అందేట్లు చూడాలి. ఈ స్థానిక కంప్లయింట్ కమిటీకి స్త్రీల సమస్యల పట్ల అంకితభావమున్న, సామాజిక సేవారంగంలో నిష్ణాతురాలైన స్త్రీని, చైర్‌పర్సన్‌గా నియమించాలి. ఆమెతోబాటుగా ఆ జిల్లాలోని సదరు మండలం, మున్సిపాలిటి వంటి వాటిచోట్ల పనిచేస్తుండే స్త్రీని ఒకరిని, మహిళలకోసం పనిచేసే ప్రభుత్వరంగ సంస్థల ప్రతినిధి ఒకరిని, లైంగిక వేధింపుల సమస్యలపై పనిచేసేవారుగా పేరొందిన మరొకరిని సభ్యులుగా నియమించాలి. వీరిలో ఒకరైనా ఎస్.సి/ఎస్.టి లేదా బిసి/మైనారిటీకి సంబంధించిన వారు, ఒకరయినా న్యాయవాది లేదా న్యాయవిజ్ఞానం కలిగిన వారు ఉ ండాలి. ఇందుకు సంబంధించిన విషయాలు చూసే సాంఘిక సంక్షేమ శాఖకు గానీ, స్త్రీ శిశు సంక్షేమశాఖకుగానీ చెందిన ప్రభుత్వ అధికారి ఈ కమిటీకి 'ఎక్స్ అఫీషియో' సభ్యులుగా ఉంటారు.

**ఫిర్యాదు :** పనిప్రదేశంలో లైంగిక హింస/ వేధింపుకు గురి అయిన మహిళ, ఆ విషయాన్ని తను పనిచేస్తుండే విభాగంలోని అంతర్గత ఫిర్యాదుల కమిటీకి, ఒకవేళ అక్కడ ఫిర్యాదుల కమిటీ లేనట్లయితే స్థానిక ఫిర్యాదుల కమిటీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదును వేధింపు సంఘటన జరిగిన మూడు నెలలలోగా ఇవ్వాలి. ఈ లైంగిక వేధింపు వరుసగా కొంతకాలం నుంచీ జరుగుతున్న నేపథ్యంలో చివరి సంఘటన జరిగిన నాటినుంచి మూడు నెలలలోగా ఫిర్యాదు చేయాలి. ఒకవేళ బాధితురాలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయలేని పరిస్థితులలో ఉంటే అందుకు సంబంధించిన ఫిర్యాదుల కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేసి, మౌఖిక ఫిర్యాదు నమోదు చేసుకునేట్లు చూడాలి. ఫిర్యాదు చేయాల్సిన మహిళ చనిపోవటం, మానసిక, శారీరక ఆరోగ్యం దెబ్బతినటం వంటి సందర్భాలలో, ఆమెకు గల వారసులుగానీ, నిర్దేశించిన మరోవ్యక్తిగానీ ఫిర్యాదు చేయవచ్చు.

ఫిర్యాదును అందుకున్న తరువాత సంబంధిత ఫిర్యాదుల కమిటీ బాధితురాలిని, బాధ్యుడినీ పిలిచి సంప్రదింపులు జరుపవచ్చు. ఈ సంప్రదింపుల ఫలితంగా బాధితురాలికి పరిహారంగా డబ్బు ఇచ్చి సెటిల్‌మెంట్ చేసుకోవటం వంటివి చేయకూడదు. ఒకవేళ ఇలా (డబ్బుతో కాకుండా) సెటిల్‌మెంట్ చేసుకున్న సందర్భాలలో ఆ విషయాలన్నిటిని నమోదు చేసుకుని బాధ్యుడికి, బాధితురాలికి ఆ పత్రాలు అందజేయాలి. ఈ సెటిల్‌మెంట్‌పై నిర్ణయం తీసుకునేందుకు సంస్థ యజమానికి, అధికారికి, జిల్లా అధికారికి కూడా సదరు పత్రాలను పంపాలి.

ఈ ఫిర్యాదును స్వీకరించిన తరువాత, వారికి వర్తించే సర్వీస్‌రూల్స్‌కు అనుగుణంగా విచారణ చేయడానికి సంబంధిత అధికారికి అందజేయాలి. ఒకవేళ అటువంటి సర్వీస్‌రూల్స్ లేని పక్షంలో ఈ విషయమై కేసు నమోదు చేసుకునేందుకు ఏడు రోజులలోగా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపే బాధ్యతను ఫిర్యాదుల కమిటీ నిర్వర్తించాలి.

ఈ ఫిర్యాదు అంది, పరిశీలనలో ఉన్న సమయంలో ఫిర్యాదుల కమిటీ ఫిర్యాదు చేసిన మహిళను కానీ, బాధ్యుడిని కానీ వేరే పనిప్రదేశానికి బదిలీ చేయమని యజమానిని కోరవచ్చు. లేదా సదరు మహిళకు మూడు నెలల ప్రత్యేక సెలవు మంజూరీకి, లేదా బాధిత మహిళకు ఊరట కల్గించే ఇతర చర్యలకు కానీ శిఫార్సు చేయవచ్చు.

ఫిర్యాదుల కమిటీ తన విచారణను పూర్తి చేసుకున్న తరువాత ఒకవేళ నేరారోపణకు గురయిన వ్యక్తి వల్ల దోషం లేనట్లు తేలితే, అతనిపై ఏ చర్య తీసుకోరాదని యజమానికి గానీ, జిల్లా అధికారికి గానీ తెలియజేయవచ్చు.

విచారణలో నిందితుడు దోషిగా తేలిన పక్షంలో విచారణ కమిటీ సదరు యజమానికిగానీ, జిల్లా అధికారికిగానీ తగు చర్యలకై సిఫార్సు చేయవచ్చు. ఆ చర్యలు క్రింది విధంగా ఉంటాయి.

అ) ప్రవర్తనా నియమావళి (సర్వీస్‌రూల్స్) వర్తించే సందర్భంలో, దుష్ప్రవర్తనకు గానూ

సూచించిన శిక్షను, సర్వీస్‌రూల్స్ లేని సందర్భంలో అందుకు వర్తించే శిక్షనూ

ఆ) బాధిత మహిళకు ఊరటనిచ్చేందుకు సర్వీస్‌రూల్స్‌లో ఏంచెప్పారనే దానికి సంబంధం లేకుండా, బాధ్యుడి జీతభత్యాలనుంచీ చెప్పినంత మొత్తాన్ని తగ్గించి, ఆ సొమ్మును బాధిత మహిళకుగాని, ఆమె వారసులకుగానీ చెల్లించటం. ఒకవేళ సదరు దోషి ఉద్యోగం ఎగ్గొట్టి తిరగటం వంటి సందర్భాలలో యజమాని/అధికారి అతని జీతంనుంచి చెల్లించటం కుదరని పరిస్థితుల్లో దోషినే చెల్లించాలని ఆదేశించాలి. అతని నుంచి సొమ్ము రాబట్టేందుకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ఆస్తుల జప్తువంటి చర్యలకై సంబంధిత జిల్లా అధికారికి ఉత్తర్వులు పంపాలి. ఆ అధికారి ఉత్తర్వులు అందిన 60 రోజులలోగా తగిన చర్యలు తీసుకోవాలి.

దురుద్దేశపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదుదారుకు అబద్ధపు సాక్ష్యం ఇవ్వటం వంటి వాటికి శిక్ష విధించటం జరుగుతుంది. అయితే సరైన విధంగా దీన్ని నిర్ధారించుకోవాలి. అంతేకాని ఫిర్యాదుదారు రుజువులు చూపించుకోవటానికి కుదరలేదని భావించినపుడు ఫిర్యాదు చేసినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదు.

నేరం రుజువైన పక్షంలో బాధితురాలికి జరిగిన మానసిక, శారీరక నష్టాలు, విధుల గైర్హాజరీ, ఉద్యోగానికి జరిగే నష్టం, వైద్య ఖర్చుల వంటి వాటితో బాటు నిందితుడి ఆర్థిక పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకొని పరిహారం నిర్ణయించాలి. ఈ పరిహారం ఒకేసారికానీ, వాయిదా పద్ధతులలో కానీ చెల్లించే వెసులుబాటు ఉంది.

సమాచార హక్కు చట్టంలో ఏముందనే దానితో సంబంధం లేకుండా బాధిత మహిళకు సంబంధించి ఆమెను గుర్తించే విధంగా వివరాలు ఏవీ పత్రికలు, టీవీలతో సహా ఎవరూ బయటపెట్టకూడదు. ఒకవేళ ఎవరయినా బయటపెడితే వారు జైలు శిక్షకు గురౌతారు.

ఈ చట్టంలో కార్యాలయం లేదా పని ప్రదేశంలో తీసుకోవాల్సిన చర్యలను నిర్దేశించారు.

పని ప్రదేశంలో భద్రతకు, రక్షణకు బయటినుంచి వివిధ పనుల కోసం వారివద్దకు వచ్చే వారినుంచీ భద్రత కల్గించే ఏర్పాట్లు ఉండాలి.

పని ప్రదేశంలో లైంగిక వేధింపులు శిక్షార్హమనే ప్రకటనతో బాటు ఫిర్యాదుల కమిటీ ఉత్తర్వులను తెలియజేస్తూ నోటీసు బోర్డులో ఉంచాలి.

నిర్ణీత సమయాల్లో అవగాహన సదస్సులు, ఫిర్యాదుల కమిటీకి అధ్యయన, శిక్షణా తరగతులు నిర్వహించాలి.

ఫిర్యాదుల కమిటీకి అన్ని సందర్భాలలోనూ అవసరమైన అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు చేయాలి.

ఈ కమిటీ ముందుకు నిందితుడిని ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలి.

అవసరమైన సమాచారాన్నంతా ఈ ఫిర్యాదుల విచారణ కమిటీకి కోరినప్పుడల్లా ఇవ్వాలి.

సర్వీస్ రూల్స్‌లో లైంగిక వేధింపులను దుష్ప్రవర్తనగా చేర్చాలి.

# నేర సంబంధ న్యాయ (సవరణ) చట్టం - 2013 (నిర్భయ చట్టం - 2013)

**ఈ చట్టాన్నే నేర సంబంధ న్యాయ (సవరణ) చట్టం–2013 గా వ్యవహరిస్తారు. భారతీయ శిక్షాస్మృతి, నేరశిక్షా విధానం, 1973, భారతీయ సాక్ష్యాధారాల చట్టం 1872, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012 చట్టాలకు మార్పుచేర్పులతో, మహిళలపై జరిగే లైంగికదాడులను సమగ్రంగా ఎదుర్కొనే ఉద్దేశంతో ఈ సవరణ చట్టం చేయడమైంది. కొన్ని కొత్త సెక్షన్‌లు చేర్చటం ద్వారా కొత్తగా వస్తున్న నేర పోకడలను సమర్థవంతంగా ఎదుర్కొని, నిందితులకు మరింత కఠిన శిక్షను విధించడం జరిగింది. ఢిల్లీలో 'నిర్భయ' కేసులో విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సర్వత్రా నిరసనలు పెల్లుబికాయి. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం మహిళలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టే చర్యలు సూచించేందుకై జస్టిస్ వర్మ నేతృత్వంలో ఒక కమీషన్ నియమించింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫార్సుల మేరకు ఈ చట్టాన్ని ఆమోదించారు.**

ఈ చట్టం ప్రకారం మహిళపై యాసిడ్ దాడి జరిగిన పక్షంలోనూ లేదా మహిళపై శారీరకంగా గాయపర్చడం వల్ల మహిళ తీవ్ర గాయాలకు లోనైన పక్షంలో పదేళ్ళకు తగ్గని జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తారు. యాసిడ్ దాడి జరిపినా, జరిపే ప్రయత్నం చేసినా ఐదేళ్ళకు తగ్గని జైలు శిక్షతోబాటు జరిమానా విధిస్తారు.

లైంగిక ఉద్దేశ్యంతో మహిళ శరీరాన్ని తాకడం, సైగలు చేయటం, లైంగికపరంగా ఒప్పుకోమని లేదా ఇతరత్రా అశ్లీల సంభాషణలు, మహిళ ఇష్టానికి వ్యతిరేకంగా బూతుబొమ్మలు, అశ్లీల చిత్రాల ప్రదర్శన వంటివి చేసినవారికి మూడేళ్ళ వరకూ కారాగార శిక్షతోబాటు జరిమానా విధించే వీలుంది. స్త్రీలు నగ్నంగా స్నానం చేయటం లేదా ఇతర పనుల్లో ఉన్నప్పుడు రహస్యంగా చూడడం, చిత్రీకరించడం వంటివి చేస్తే మూడేళ్ళకు పైన ఏడేళ్ళ వరకు జైలుతోబాటు జరిమానాతో కూడిన శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ బాధితురాలి అంగీకారంతో నగ్నచిత్రీకరణ జరిపినా నేరమౌతుంది.

మహిళ అభిమతానికి విరుద్ధంగా సదరు స్త్రీ యోని, మల, మూత్ర విసర్జన భాగాలలో ఎక్కడయినా ఏ వస్తువు జొప్పించినా, అందుకు బలవంతం చేసినా, ఎవరితోనైనా

ఆవిధంగా చేయమని ఒత్తిడి చేసినా అత్యాచార నేరం క్రింద శిక్ష విధించటమౌతుంది. ఆ మహిళకు సంబంధించిన వారిని ఎవరినయినా చంపుతామనికానీ, గాయపరుస్తామనికానీ స్త్రీని భయపెట్టి లొంగదీసుకున్నా, పరాయి మహిళను భర్తకు తెలియకుండా లొంగదీసుకున్నా లేదా ఆ స్త్రీ సరైన మానసిక స్థితిలో లేనపుడు లేదా మద్యం మత్తు లేదా హానికర పదార్థం వినియోగించిన స్థితిలో ఉన్నా, అంగీకారం సక్రమంగా తెలుపలేని పరిస్థితులలోనూ, అంగీకారం ఉన్నా 18 సం॥లోపు బాలికతో పైపేరాలో వివరించినట్టు ప్రవర్తించినా అత్యాచారం క్రింద శిక్ష విధిస్తారు. ఇందుకు ఏడేళ్ళకు తగ్గకుండా జైలు శిక్షతోబాటు జరిమానా కూడా విధిస్తారు.

ఇదే నేరాన్ని పోలీస్‌స్టేషన్‌లో కానీ, మరెక్కడయినా చేసిన పోలీసు అధికారికి, సైన్యంలో పనిచేసే వారికి, రిమాండ్ హోం, బాలల హోం వంటి చోట్ల పనిచేసేవారికి, ఆస్పత్రి సిబ్బందికి, మతకలహాల సమయంలో అత్యాచారం చేసినవారికి, గర్భిణులు, 16 సం॥ల లోపు పిల్లలను అత్యాచారం చేసినవారికి, తన ఆధీనంలోని మహిళపై అత్యాచారం జరిపినవారికి, మానసిక, శారీరక వైకల్యంతో బాధపడే స్త్రీపై అత్యాచారం చేసినవారికి, అత్యాచారాన్ని మళ్ళీ మళ్ళీ కొనసాగించిన వారికి మరింత కఠిన శిక్షను నిర్దేశించటమయింది. పదేళ్ళకు తగ్గకుండా జైలుగానీ, జీవితఖైదుతోబాటు జరిమానా గానీ విధించవచ్చు.

ఈ సందర్భంగా మహిళ మరణించినా, కోమాలోకి వెళ్ళినా నేరస్తునికి 20 సం॥లకు తగ్గకుండా ఆమరణ ఖైదు విధించవచ్చు. ఈ చట్టం ప్రకారం భార్యతో కోర్టు డిక్రీద్వారా కానీ, మరేవిధంగా కానీ విడిగా ఉంటున్న సమయంలో భార్యతో సంభోగం జరిపితే రెండేళ్ళకు తక్కువ కాని జైలు జరిమానా విధించవచ్చు.

ఒక మహిళను ఒకరు లేదా అంతకు మించిన వ్యక్తులు సామూహికంగా / ఉమ్మడిగా అత్యాచారం చేస్తే ఆ చర్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఆ నేరంలో వ్యక్తిగతంగా పాల్గొన్నట్లు భావించి విడివిడిగా ఒక్కొక్కరికీ జీవితఖైదు విధించవచ్చు.

ఏ వ్యక్తి అయినా మానసిక, శారీరక వైకల్యంతో ఉన్నట్లయితే ఆ వ్యక్తి గుర్తింపును వీడియో తీయాలి. నేరారోపణ చేసిన స్త్రీ రక్షణకు సరయిన చర్యలు తీసుకునేందుకు న్యాయస్థానం ఆదేశించాలి.

నేరవిచారణను ఛార్జిషీటు నమోదయిన రెండు నెలల్లో పూర్తి చేయాలి. బాధితురాలికి ప్రయివేటు వైద్యశాలలతో సహా ప్రభుత్వ వైద్యశాలలన్నిటిలో ప్రథమ చికిత్సతో బాటు అన్ని వైద్యసేవలు అందించటమే కాకుండా, తక్షణం ఆ నేర సమాచారాన్ని పోలీసులకు అందించాలి.

బాధితురాలికి నిందితుడి నుంచి రాబట్టే అపరాధ రుసుముతో బాటు రాష్ట్రప్రభుత్వం కూడా నష్టపరిహారం చెల్లించాలి.

# లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ చట్టం - 2012

**భారత రాజ్యాంగంలోని 39వ అధికరణంలో ఇతర విషయాలతోబాటుగా సంతోషంగా గడపాల్సిన బాల్యాన్ని బాధామయం కాకుండా చూసి, పెరుగుతున్న వయసులో వారికి అన్నిరకాల దోపిడీలనుంచి రక్షణ కల్పించి, వారి స్వేచ్ఛకూ, వ్యక్తిగత గౌరవానికి భంగం కాకుండా ఉండే విధాన నిర్ణయాన్ని అవలంబించాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది.**

**ఐక్యరాజ్యసమితి 1992 డిసెంబరు 11న పిల్లల హక్కులపై జరిపిన తీర్మానంలో (అ) పిల్లలను లైంగికపరంగా చట్టవిరుద్ధ చర్యలకు పురికొల్పటం, బలవంతం చేయటం (ఆ) పిల్లలను వ్యభిచార వృత్తిలోకి దించి దోపిడి చేయటం, ఇతర చట్ట వ్యతిరేక లైంగిక చర్యలకు ఉపయోగించుకోవడం (ఇ) పిల్లలను కామపరంగా నగ్నంగా ఉపయోగించటం, చిత్రాలు తీయటం వంటి వాటిని పటిష్టంగా నిరోధించాలని తీర్మానించింది. అందులో భారత ప్రభుత్వం పాల్గొని అంగీకరించింది. అందుకు అనుగుణంగా పిల్లలకోసం ప్రత్యేక చట్టం తెచ్చారు.**

**ముఖ్యాంశాలు :**

అ) ఈ చట్టం బిడ్డలందరకూ వర్తిస్తుంది. బిడ్డ అంటే 18 సం॥లలోపు వయస్సు ఉన్న బాలుడు లేదా బాలిక అని అర్థం.

ఆ) ఈ చట్టంలో బిడ్డ ఏదేని శరీరభాగంలోకి ఏదేని అవయవం లేదా వస్తువు ఏమేరకు చొప్పించి దాడిచేసినా తీవ్ర శిక్ష విధించవచ్చు. ఒకవేళ ఈ చర్యను పోలీసు, మిలటరీ, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది జరిపితే శిక్ష తీవ్రత మరింత ఎక్కువ ఉంటుంది.

ఇ) బిడ్డ శరీరాన్ని ఏరకంగా అశ్లీల దృష్టితో తాకినా అది లైంగికదాడి అవుతుంది. ఒకవేళ బిడ్డపై ఏరకంగా జరిగిన లైంగిక దాడి అయినా ఒకరికంటే ఎక్కువమంది జరిపినట్లయితే ఆ గుంపులోని ప్రతి ఒక్కరూ విడివిడిగా, ఒకరే లైంగిక దాడి జరిపినట్లుగా భావించి శిక్షించాల్సి వస్తుంది.

ఈ) బిడ్డ చూసేలా సైగలు చేయడం, శబ్దాలు చేయడం, ఏదైనా వస్తువును లేదా శరీర అంగాన్ని లైంగిక ఉద్దేశ్యంతో బిడ్డకు కనబడేటట్లు ప్రదర్శించడం, ఆ సైగలు, అంగాల్ని బిడ్డ చూసినా వేధింపు క్రింద నేరస్తులౌతారు. కామప్రేరితమైన వస్తువులు, బొమ్మలు, చిత్రాలు చూపినా, వెంటబడి తిరగడం ద్వారా లేదా ఫోన్, మెయిల్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా వేధించినా లైంగికనేరం క్రింద మూడేళ్ళవరకూ జైలు శిక్ష పడుతుంది.

ఉ) బిడ్డపై ఏ రకమైన లైంగికనేరం జరిగేందుకు అయినా, ఏవిధంగా

ప్రోత్సహించినా, నేరానికి ప్రయత్నించినా ఈ చట్ట ప్రకారం నేరం. ప్రోత్సాహం చేయటం ఏరకంగా ఉన్నా శిక్షార్హమైన నేరమే.

నేరం జరిగినట్లు తెలిసినా, జరుగవచ్చుననే భయంవున్నా, ప్రత్యేక బాలపోలీసు (జువైనల్) విభాగానికి గానీ, స్థానిక పోలీసులకు కానీ తెలియజేయాలి. రిపోర్టు నమోదు చేసుకొని, 24 గంటలలోపు ఈ విషయం చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి, పిల్లల న్యాయస్థానంలో (పిల్లల న్యాయస్థానం లేనిచోట సెషన్స్ కోర్టులో) తెలియజేయాలి. బిడ్డకు ఆలన, రక్షణ అవసరమని భావించిన పక్షంలో తక్షణం అందుకు ఏర్పాట్లు చేయాలి. ఈ చట్టం ప్రకారం తను సరైనదిగా నమ్మి సమాచారం ఇచ్చిన వ్యక్తిపై ఎలాంటి సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకునే వీలులేదు. ఐతే ఇతరులకు యాతన కలిగించి, పీడించేందుకు ఫిర్యాదు చేస్తే ఆ వ్యక్తికి జైలు శిక్ష విధించవచ్చు. బిడ్డ ఫిర్యాదు చేస్తే అది ఋజువు కాకున్నా బిడ్డపై ఎలాంటి చర్యలూ తీసుకునే వీలులేదు.

ఇక టి.వి. పత్రికల వాళ్ళు బాధిత బిడ్డ ముఖం చూపించటం చేయరాదు. బిడ్డ పేరు, చదివే స్కూలు, ఇరుగు పొరుగు వంటి బిడ్డ గుర్తింపును తెలియజేస్తే కారకులకు ఒక సంవత్సరం వరకూ జైలు శిక్ష విధించవచ్చు.

కేసు పరిశీలన, పరిశోధన సమయంలోకూడా బిడ్డను ఏయే ప్రశ్నలు అడగదల్చుకున్నదీ తెలియజేయాలి. బిడ్డ బహిరంగ గుర్తింపునకు అనుమతించకూడదు. న్యాయస్థానంలో పరీక్షించే సమయంలో నిందితుడు బిడ్డకు కనబడకుండా చర్యలు తీసుకోవాలి. విచారణ సందర్భంగా కానీ, కేసు నమోదు సందర్భంగా కాని ఆ బిడ్డ మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నా, బిడ్డకు భాష రాకున్నా తగిన ఫీజు చెల్లించి, బిడ్డతో భావప్రసరణ (సైగలు, వేరే భాష) జరపగల వారి సహాయం పొందాలి.

బిడ్డకు న్యాయవాదిని ప్రత్యేకంగా నియమించుకునే హక్కు ఉంది. ఒకవేళ వారు ఆర్థిక స్థోమత లేనివారు అయితే లీగల్ సర్వీసెస్ అథారిటీ ఒక న్యాయవాదిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి. ఈ చట్టం అమలు పర్యవేక్షించడానికి రాష్ట్రస్థాయిలోనూ, కేంద్రస్థాయిలోనూ 'కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్' సంస్థల ఏర్పాటు చేయాలి.

ఈ చట్టం ప్రకారం ఫిర్యాదు అందుకుని నమోదు చేసే వ్యక్తి ఫిర్యాదు చేసినవారికి తన పేరు, హోదా, చిరునామా, టెలిఫోను నెంబరు, తన పై అధికారి పేరు, చిరునామాలు తప్పనిసరిగా ఇవ్వాలి. బిడ్డకు తక్షణం అవసరమయ్యే వైద్యసహాయాన్ని బిడ్డకు సంబంధించిన వ్యక్తి సమక్షంలో జరపాలి. ఫోరెన్సిక్ పరీక్షలకు అవసరమైన నమూనా సేకరణకు ఏర్పాటు చేయాలి.

బిడ్డకు జరిగిన నష్టం, గాయాలు, పనిచేసేట్లయితే కోల్పోయిన పనిదినాలు, శారీరక, మానసిక ఆరోగ్యం, వైకల్యత జరిగితే దాని తీవ్రత, మొ॥ అంశాలు దృష్టిలో ఉంచుకొని అవసరమైన పరిహారాన్ని 'బాధితుల పరిహార నిధి' నుంచీ చెల్లించాలి. ఆ రకమైన నిధులు పరిహారాలు లేనిచోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచీ ఉత్తర్వులు అందిన 30 రోజులలోగా రాష్ట్రప్రభుత్వమే చెల్లించాలి.

# మహిళలు, పిల్లల కోసం భూమిక ఆధ్వర్యంలో నడుస్తున్న సపోర్ట్ సెంటర్స్

## భూమిక హెల్ప్‌లైన్ : 1800 425 2908

**సమస్యల్లో ఉన్న, హింసకు గురౌతున్న మహిళలకు సలహా, సమాచారం కోసం**

సమస్యల్లో ఉన్న మహిళలకు సాంత్వననిచ్చి, వారికి భద్రతాభావాన్ని పెంచే హెల్ప్‌లైన్ 2006 సంవత్సరంలో డిసిపి సౌమ్యామిశ్రాగారి చేతులమీదుగా ప్రారంభమైంది. ప్రారంభంలో 8 గంటలపాటు టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా సేవలు అందించబడేవి. సమస్యల్లోని మహిళల అవసరార్థం ఈ సేవలు 24 గంటలపాటు విస్తరించాయి. 3 షిఫ్టులలో సుశిక్షితులైన కౌన్సిలర్లచే ఇది నిర్వహించబడుతోంది. ఈ హెల్ప్‌లైన్ సేవలను రెండు తెలుగు రాష్ట్రాల బాధిత స్త్రీలతోపాటు దేశం నలుమూలల నుంచి వినియోగించుకుంటున్నారు. ఈ ఫోన్ టోల్‌ఫ్రీ కాబట్టి ఫోన్ చేసినవారికి బిల్లు పడదు. కొంతమంది ఫోన్‌కాల్‌తో పాటు ఈ మెయిల్ ద్వారా కూడా తమ సమస్యలను తెలియపరుస్తారు.

- గోప్యత పాటించడం హెల్ప్‌లైన్ ముఖ్య ఉద్దేశ్యం.
- బాధిత స్త్రీల సమస్యలను సానుభూతితో వినడం, అవసరమైన సమాచారంతో సమస్యను పరిష్కరించుకునే మార్గాలను తెలియచేయటం.
- సమస్యల్లో ఉన్న స్త్రీలకు ధైర్యాన్ని అందించడం ద్వారా సరైన నిర్ణయం తీసుకునేలా ప్రోత్సహించడం.
- స్త్రీల కోసం పనిచేస్తున్న సంస్థలతో అనుసంధానం చేయటం.
- సమస్యల్లో ఉండి డిప్రెషన్‌లో ఉన్న స్త్రీలకు మానసిక వైద్య నిపుణుల సహాయం అందేలా ప్రోత్సహించటం, ఎక్కడికి వెళ్ళాలో సూచించటం.
- న్యాయపరమైన సలహాలు/సూచనల కోసం కోర్టు పద్ధతులను, కోర్టు పని విధానాన్ని అర్థం చేయించడం కోసం ప్రతి శనివారం హెల్ప్‌లైన్‌లో న్యాయవాదులచే సలహాలు ఇప్పించడం.
- స్త్రీల సహాయార్థం ఉన్న సహాయ సంస్థల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ, బాధిత స్త్రీలకు తెలియపరచటం, సహాయాన్ని అందచేయడం.

- హెల్ప్‌లైన్ నిర్వహణ ద్వారా సమస్యల్లో ఉన్న స్త్రీలకు అందుతున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం 9వ తరగతి "సాంఘిక శాస్త్రం" పాఠ్యపుస్తకంలో హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబరును "స్త్రీలు మరియు పిల్లల చట్టాలు" అనే పాఠంలో ప్రింట్ చేయడం ద్వారా విద్యార్థులకు నంబరును అందుబాటులోకి తెచ్చారు.

## స్పెషల్ సెల్, మహిళా కారాగారం, చంచల్‌గూడ

భూమిక ఉమెన్స్ కలెక్టివ్ నవంబరు 2015 నుండి చంచల్‌గూడ మహిళా కారాగారంలో స్పెషల్ సెల్ నిర్వహిస్తోంది. ఈ సెల్ ద్వారా వివిధ కారణాలతో, పరిస్థితులతో కారాగారానికి వచ్చిన మహిళలకు కౌన్సిలింగ్ అందించడం ద్వారా వారి వారి పరిస్థితులను అర్థం చేసుకోవడం, చట్ట, న్యాయపరమైన సలహాలను అందించటం, ఖైదీలకు అవసరమైన సమాచారం కోసం నిపుణులు, లాయర్ల సహకారం తీసుకుంటాం. అలాగే అనుకోని పరిస్థితుల కారణంగా జైలుకు వచ్చిన మహిళలకు జైలులోని వాతావరణాన్ని, పరిస్థితులను అర్థం చేసుకునేలా, మానసికంగా సిద్ధపడేలా కౌన్సిలింగ్ అందించడం, వారికి వారి జీవితం పట్ల ఆశావహ దృక్పథాన్ని పెంపొందించుకునేలా చేయడం, దాంతోపాటు హఠాత్తుగా ఏదైనా సంఘటన జరిగి జైలుకి వచ్చిన తర్వాత అతలాకుతలమైన వారి కుటుంబాన్ని, ఒకవేళ పిల్లలుంటే వారి సంరక్షణ వంటి విషయాల గురించి కూడా భూమిక పట్టించుకుంటుంది. అవసరాన్ని బట్టి వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను కలిసి పరిస్థితిని వివరించడంతోపాటు వారి అవసరాలను గుర్తించి తదనుగుణమైన చర్యలు చేపడతారు. దీనివల్ల జైలుకు వచ్చిన వారి పరిస్థితులు, వారి కుటుంబ నేపథ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. అంతేకాక జైలుకు వచ్చి వెనక్కు వెళ్ళిన తర్వాత తన కుటుంబంతో, చుట్టుపక్కలవారితో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తిరిగి తన జీవితాన్ని సాధారణంగా గడపగలిగేలా కుటుంబసభ్యులకు, చుట్టుపక్కలవారికి, అలాగే జైలుకు వచ్చిన స్త్రీకి కౌన్సిలింగ్ చేయడం జరుగుతుంది. తద్వారా ఆయా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేందుకు సాయపడతారు. అలాగే నెలకు రెండుసార్లు జైలులోని మహిళలకు చదువు ప్రాముఖ్యత, ఆరోగ్య సంబంధిత అంశాలు, చట్టాలపై అవగాహన, జీవితం పట్ల సానుకూల దృక్పథం ఏర్పరచుకునేలా ఆయా రంగాలలో నిపుణులైన మహిళలచేత రెండు గంటలపాటు సెషన్స్ నిర్వహించబడతాయి. జైలులోని మహిళలు శారీరకంగా, మానసికంగా సంతోషంగా ఉండేలా వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు ఆటలు ఆడించటం, పాటలు పాడించటం, స్త్రీల అంశాలపై చర్చించటం వంటి కార్యక్రమాల ద్వారా అందరూ తమ

తమ జీవితాలను విశ్లేషించుకుని తమ భవిష్యత్తు పట్ల నమ్మకంతోపాటు సరైన నిర్ణయాలు తీసుకోగలిగేలా అవకాశం కల్పించబడుతుంది.

## సపోర్ట్‌సెంటర్ - మహిళా పోలీస్ స్టేషన్, సరూర్‌నగర్

ఈ మహిళా పోలీస్‌స్టేషన్ డిసెంబర్ 2016లో భగత్‌నగర్, సరూర్‌నగర్‌లో ప్రారంభించ బడింది. ఈ పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన నాటి నుంచి భూమిక ఉమెన్స్ కలెక్టివ్ నుండి ఇద్దరు కౌన్సిలర్లు తమ సేవలనందిస్తున్నారు. ఈ స్టేషన్‌కు ప్రతిరోజూ సమస్యలలో ఉన్న స్త్రీలు వస్తుంటారు. ఇక్కడ పనిచేస్తున్న కౌన్సిలర్ జీతాన్ని రాచకొండ కమిషనరేట్ చెల్లించడం ద్వారా స్త్రీల సమస్యల పట్ల పోలీస్ వ్యవస్థ సానుకూలంగా స్పందిస్తున్నటానికి ఉదాహరణంగా చెప్పవచ్చు. వివిధ రకాల కుటుంబ సమస్యలతో ఇక్కడకు వచ్చే స్త్రీలకు తగిన సలహా, సహాయం అందించడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, ధైర్యం కలిగేలా వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. వచ్చేవారి సమస్యలను బట్టి వారికి డివిసెల్, సఖి సెంటర్, లీగల్ సర్వీసెస్ అథారిటీ వివరాలతో పాటు, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు బానిసలైనవారికి ఆ అలవాటును మార్చుకునేందుకు సాయం చేసే డీ అడిక్షన్ సెంటర్లు, మానసికంగా బాధపడే వారికి మానసిక చికిత్సా కేంద్రాల అడ్రస్‌లను, కాంటాక్ట్ పర్సన్ వివరాలను అందిస్తూ వారితో అనుసంధానిస్తారు.

భూమిక తరపున పనిచేస్తున్న కౌన్సిలర్స్ ఈ స్టేషన్‌కు వచ్చే బాధిత స్త్రీలకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు, సంబంధిత (మహిళా) చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తారు. అంతేకాక ఆయా స్త్రీల పరిస్థితిని, అవసరాన్ని బట్టి తాత్కాలిక, శాశ్వత ఆశ్రయం కల్పించటం, వారు స్వయంశక్తితో జీవనోపాధి పొందేలా ఏర్పాట్లు చేయటం, వారి పిల్లలను హాస్టల్‌లో చేర్పించటం ద్వారా వారి చదువుకు ఆటంకం కలగకుండా చూడటం, వైద్య సదుపాయం అవసరమైతే సంబంధిత ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళటం, వారి సమస్య ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోకి రానట్లయితే సంబంధిత స్టేషన్లలో కేసు నమోదు చేయటం, ఎప్పటికప్పుడు కేస్‌ను ఫాలోఅప్ చేయడంతోపాటు బాధిత స్త్రీలకు అన్నిరకాలుగా అండగా నిలబడడం జరుగుతోంది.

**అడ్రస్ :** మహిళా పోలీస్ స్టేషన్, సరూర్‌నగర్.
ఫోన్ నెం. 040-27853901

## సపోర్ట్ సెంటర్ - మహిళా పోలీస్‌స్టేషన్, గచ్చిబౌలి

సైబరాబాదు పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో మహిళలకు బాసటగా నిలిచేందుకుగాను మహిళా పోలీస్ స్టేషన్ ప్రారంభించారు. 2015 డిసెంబరు 5న భూమిక ఆధ్వర్యంలో సపోర్ట్ సెంటర్ మొదలైంది.

ఈ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు ధైర్యం కల్పించడంతో పాటు సమస్యను అధిగమించడానికి అవసరమైన కౌన్సిలింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నారు. ఈ సెంటర్‌లో ఇద్దరు సుశిక్షితులైన కౌన్సిలర్లు తమ సేవలనందిస్తున్నారు.

సమస్యతో వచ్చిన మహిళకు ముందుగా ధైర్యం చెప్పి సమస్యను అధిగమించటానికి కావలసిన నమ్మకాన్ని కలిగించటం కౌన్సిలింగ్ ప్రక్రియలో మొదటి భాగం. తన సమస్యను సామరస్యంగా వినటం వల్ల బాధిత మహిళకు కొంత ఊరట కలుగుతుంది. తర్వాత అవసరాన్ని బట్టి, కేసు పరిస్థితిని బట్టి కుటుంబ సభ్యులను కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని కోరి వారికి ముందు విడివిడిగాను, తర్వాత కలిపి కౌన్సిలింగ్ చేయటం ద్వారా సమస్యను అర్థం చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుంది. దాంతోపాటు చట్టాలపైన అవగాహన, సంబంధిత కేసుకు సంబంధించిన చట్టంపైన అవగాహన అందిస్తారు. అంతా జరిగాక సమస్య ఉన్న మహిళ తన సమస్యపై తాను నిర్ణయించుకున్న దాని ప్రకారం ఆమెకు అవసరమైన న్యాయ సహాయం అందిస్తారు.

**అడ్రస్ :** ఐటి కారిడార్, గచ్చిబౌలి, హైదరాబాద్.
ఫోన్ నెం. 91000 22826

## స్పెషల్ సెల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్
## అల్వాల్ & ఉప్పల్ పోలీస్ స్టేషన్

భూమిక ఆధ్వర్యంలో అల్వాల్ మరియు ఉప్పల్‌లో కూడా సపోర్టుసెంటర్స్ మొదలుపెట్టాము. సపోర్ట్ సెంటర్‌కు సమస్యతో వచ్చిన మహిళలను మొదటిగా వారు వెలిబుచ్చే, అభిప్రాయాలను సానుకూలంగా వినడం ద్వారా వారు పడుతున్న వేదనను అర్థం చేసుకోవడానికి స్పష్టంగా మాట్లాడి సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత సమస్యలో ఉన్న మహిళలు ఉన్న పరిస్థితి గురించి ఆలోచించడం, తగిన నిర్ణయం తీసుకోవడా నికిగాను దశలవారీగా కనీసం రెండు, మూడు సెషన్లతో కౌన్సిలింగ్ నిర్వహించ బడుతుంది. సమస్య పరిష్కారంగా కుటుంబం నుండి విడిగా ఉండాలని మహిళ

నిర్ణయించుకుంటే వారికి అందుబాటులో ఉన్న షెల్టర్ హోంలకు సంబంధించిన వివరాలను ఇస్తారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ వివరాలు, హెల్ప్‌లైన్ ద్వారా న్యాయపరమైన సలహాలు అందిస్తారు. ఈ సెంటర్‌లో ఇద్దరు కౌన్సిలర్లు ఉంటారు. సమస్యతో సెంటర్‌కి వచ్చిన స్త్రీల యొక్క కుటుంబ పరిస్థితి, సమస్య పూర్వాపరాలను క్షుణ్ణంగా అర్థం చేసుకునేందుకుగాను గృహ సందర్శనలు కూడా చేసి వారి క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఉంటారు.

**అడ్రస్:** ఉప్పల్ పోలీస్ స్టేషన్, ఉప్పల్ రింగ్ రోడ్, హైదరాబాద్.
**అడ్రస్ :** అల్వాల్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ ఆఫీస్ దగ్గర,టెంపుల్ అల్వాల్, సికింద్రాబాద్.

## భూమిక సపోర్ట్ సెంటర్, విజయవాడ

భూమిక ఉమెన్స్ కలెక్టివ్ కార్యక్రమంలో భాగంగా విజయవాడలో స్పెషల్ సెల్ డిసెంబర్ 13, 2017 నుంచి పనిచేస్తోంది.

ఒక బాధిత మహిళ మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చినపుడు వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారివారి సమస్యలను బట్టి వారిని వివిధ సహాయ వ్యవస్థలకు అనుసంధానం చేస్తారు. ఆమెకు న్యాయ సహాయం అందిస్తారు. అవసరమైతే ఆమె క్షేమ సమాచారాలు తెలుసుకోవడానికి ఇంటికి కూడా వెళతారు. ఆమె తన సమస్యను పరిష్కరించుకొనేలా బలోపేతం చెయ్యడం కౌన్సిలర్ ముఖ్యమైన విధిగా ఉంటుంది.

**అడ్రస్ :** మహిళా రక్షణ కేంద్రం, మహిళా పోలీస్ స్టేషన్, లబ్బీపేట్, విజయవాడ. కృష్ణా జిల్లా. ఫోన్ : 99496 33166

## భూమిక సపోర్ట్ సెంటర్, రాజమండ్రి

2017 సంవత్సరంలో రాజమండ్రి మహిళా పోలీస్ స్టేషన్‌కు అనుబంధంగా రెడ్‌క్రాస్ బిల్డింగ్‌లో సపోర్ట్ సెంటర్ ప్రారంభించబడింది. సమస్యలతో వచ్చిన స్త్రీలకు ముందు వ్యక్తిగతంగా సమస్యను అర్థం చేసుకుని వారికి సమస్యపట్ల అవగాహన కల్పించడం, సలహాలు, సూచనలు అందించడం జరుగుతుంది. ఆ తర్వాత అవసరాన్ని బట్టి కుటుంబ సభ్యులతో విడివిడిగాను, సమిష్టిగాను చర్చించడం జరుగుతుంది. సెంటర్‌కు వస్తున్న సమస్యల్లో ఎక్కువగా భార్యాభర్తల గొడవలు, సహజీవనం, వివాహేతర

సంబంధం, పిల్లలు, కుటుంబాల పట్ల బాధ్యత లేకపోవడం, మద్యపానం, తాగివచ్చి కొట్టడం, కట్నం సమస్యలు వంటివి ముఖ్యమైనవి. బాధిత స్త్రీలకు న్యాయపరమైన సలహాలు, సూచనలు, సమాచారం అందించడానికి సెంటర్‌లో లీగల్ అడ్వయిజర్‌ను నియమించాము. దీనిలో భాగంగా రాజమండ్రి స్పెషల్ సెల్‌కు లాయర్ వచ్చి కేసులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చి న్యాయపరమైన హక్కులను పొందడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయాలో వివరిస్తారు.

| |
|---|
| **అడ్రస్ :** 2వ అంతస్తు, రెయిన్ బో కలర్ ల్యాబ్ పైన, దేవి చౌక్, రాజమండ్రి. ఫోన్ నెం. 99498 44166 |

## భూమిక సపోర్ట్ సెంటర్, రంపచోడవరం

| |
|---|
| **అడ్రస్:** టి.ఇ.ఐ.పి. బిల్డింగ్, ఏరియా హస్పిటల్, రంపచోడవరం, తూర్పు గోదావరి జిల్లా-533288. ఫోన్: 9490403709 |

## భూమిక సపోర్ట్ సెంటర్, కరీంనగర్

తెలంగాణలో అత్యధికంగా మహిళలపై నేరాలు నమోదవుతున్న జిల్లాలలో కరీంనగర్ మొదటిది. కరీంనగర్ మహిళలకు ఆసరాగా ఉండేందుకుగాను, హింసకు గురవుతున్న మహిళలకు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఒక వేదికగా మహిళా పోలీస్‌స్టేషన్‌లో భూమిక ఉమెన్స్ కలెక్టివ్ ద్వారా మహిళా సపోర్ట్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాము. ఈ సెంటర్ 2015 వ సం॥ నుండి తన సేవలను అందిస్తోంది. ఈ సెంటర్‌లో ఒక కౌన్సిలర్ ఉన్నారు. ఈ సెంటర్ సోమవారం నుండి శనివారం వరకు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటలవరకు పని చేస్తుంది.

| |
|---|
| అడ్రస్: మంకమ్మ తోట, కరీంనగర్ - 505 001. ఫోన్: 9491214479 |

## 'షీ టీమ్స్' తో కలిసి చేస్తున్న కార్యక్రమం

దేశంలోనే ప్రప్రథమంగా తెలంగాణా రాష్ట్రంలో బాలికలు, యువతులు, మహిళల రక్షణ కోసం నిర్వహించబడుతున్న కార్యక్రమం షీ-టీమ్స్. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి (ఎక్కడైతే మహిళలు ఎక్కువగా సంచరిస్తారో అలాంటి ప్రదేశాలు) బహిరంగ

ప్రదేశాల్లో వేధింపులకు గురిచేసే వ్యక్తులను పట్టుకునేందుకు వీలుగా 60 టీమ్‌లను ఏర్పాటు చేశారు. అలాగే వేధింపులకు గురయ్యే మహిళలు వెంటనే సహాయం కోరుతూ 100 నంబరుకు ఫోన్ చేసేలా, వాట్సప్ మెసేజెస్ ద్వారా సమాచారం పంపించేందుకు 9490617444, ఫేస్‌బుక్ ద్వారా, sheteam.cyberabad@ gmail.com, Rachakonda, Hyderabad కు మెయిల్ ద్వారా సమాచారం అందించవచ్చు.

డిసెంబర్, 2015 నుండి షీ టీమ్స్ ద్వారా పట్టుకోబడిన నిందితులకు భూమిక కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. వీరు ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో వేధింపులు, ఈవ్ టీజింగ్ కేసులకు సంబంధించిన నిందితులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.

ముందుగా నిందితులతో ముఖాముఖి సంభాషణ జరుపుతారు. తర్వాత తల్లి/తండ్రి లేదా భార్య సమక్షంలో సమస్యను, నిందితుడు చేసిన చర్యలను, వారిపై మోపబడిన ఆరోపణలను తెలియచేస్తారు. వారి కుటుంబ సభ్యులకు కూడా వారి బాధ్యతను, పిల్లలు, వారి ప్రవర్తనలపై ఎలాంటి అజమాయిషీ ఉండాలనే విషయాలను తెలియచేస్తారు. ఈ చర్యలవల్ల చట్టపరంగా ఎలాంటి శిక్షలు పడే అవకాశాలున్నాయో, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించిన సమగ్ర సమాచారాన్ని ఇస్తారు. మొదటిసారి నిందితుడిగా పట్టుబడితే చట్టప్రకారం శిక్షలు, సమాజంలో గౌరవం, చదువు యొక్క ప్రాముఖ్యత వంటి అంశాలపై సమాచారం ఇస్తారు. శిక్షలు పడితే దాని ప్రభావం జీవితంపై ఏ విధంగా పడుతుందో, ఫలితాలు ఎంత తీవ్రంగా ఉంటాయో తెలియచేస్తారు. ఈ విషయం అంత సులువుగా తీసివేయవద్దని, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని ఇకముందు మరలా అలా జరగకుండా చూడాలని, వారికి ఆ విషయం అర్థమయ్యేలా చెప్పాలంటూ నిందితుని తల్లి/తండ్రి లేదా భార్యకి చెప్తారు. ఒకవేళ నిందితులు వారి తల్లి/తండ్రి లేదా భార్యని తీసుకురాకపోతే నిందితుడిని మరలా కౌన్సిలింగ్‌కి రావాలని, కుటుంబసభ్యులను తప్పకుండా తీసుకురావాలని సూచిస్తారు. ఇక్కడికి కౌన్సిలింగ్‌కి వచ్చే నిందితులలో 13 నుండి 65 కు పైబడిన వయస్సు కలిగిన పురుషులు... ముఖ్యంగా స్టూడెంట్స్, ప్రైవేటు ఉద్యోగులు, అసంఘటిత రంగంలోని కార్మికులు, ఐటి ఉద్యోగస్థులు ఉంటారు. ముఖ్యంగా బస్‌స్టాప్‌లలో, స్కూళ్ళు, కాలేజీల దగ్గర వేధింపులకు పాల్పడేవారు, సోషల్ మీడియా ద్వారా వేధింపులకు గురిచేసేవారు నిందితులుగా కౌన్సిలింగ్‌కు హాజరవుతారు.

వేధింపులకు గురైన మహిళలు, యువతులు వాట్సప్ నంబర్ ద్వారా రిపోర్టు చేస్తారు. అలాగే సంఘటన సమయంలో షీ టీమ్స్ ద్వారా పట్టుకోబడినవారు, స్పై కెమెరాల ద్వారా పట్టుబడిన వారు ఎక్కువగా ఉంటారు.

## బాల్య వివాహాల నిరోధానికి కృషి చేస్తున్న భూమిక, నారాయణ్‌పేట్

భూమిక ఉమెన్స్ కలెక్టివ్, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూరు, దామరగిద్ద మండలాల్లోని 102 గ్రామాలలో జులై 2015 నుండి పనిచేస్తోంది. బాల్య వివాహాల నిర్మూలన, యుక్తవయసు బాలబాలికలను స్వశక్తివంతులను చేయటం, బాల్యవివాహాలపై పనిచేసే సంస్థలు/వ్యవస్థలను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ ప్రాజెక్టులో భాగంగా మద్దూరు మండలంలోని 67 గ్రామాల్లో, దామరగిద్ద మండలంలోని 35 గ్రామాల్లో మొత్తంగా 102 గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని స్కూలు పిల్లలతో, యుక్తవయసు బాలబాలికలతో, యూత్, స్వయం సహాయక సంఘం సభ్యులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సభ్యులతో, కుల పెద్దలతో బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, బాలబాలికల చదువు, వారి భవిష్యత్తు వంటి అంశాలతోపాటు, 2013–బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుంది. మండల స్థాయిలో విద్యాధికారులు, పోలీసులు, పురోహితులతో బాల్యవివాహాల నిర్మూలనలో వారి బాధ్యత గురించి చర్చించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల ద్వారా బాల్యవివాహాల నిర్మూలన, పిల్లల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం, జెండర్ స్పృహను పెంపొందించడం, బాలబాలికలు వారి అభిప్రాయాలు వ్యక్తపరచడానికి, వారు స్వశక్తివంతులయ్యేలా కృషి చేయడం జరుగుతోంది.

**అడ్రస్:** ఇ.నెం.: 2–22, నారాయణ్‌పేట రోడ్డు,
నవోదయ డిగ్రీ కాలేజ్ ప్రక్కన, మద్దూరు, మహబూబ్‌నగర్ – 509001.
ఫోన్ నం.: 9100022829

# సఖి కేంద్రం / వన్ స్టాప్ సెంటర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల (లైంగిక, మానసిక, శారీరక, ఆర్థిక, రాజకీయ) హింసల నుండి రక్షణ కల్పించడానికి అనేక సహాయ సంస్థలను ఏర్పాటు చేసాయి. షీ టీమ్స్, 181 హెల్ప్ లైన్, డివి సెల్ లాంటి అనేక సంస్థలను ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం ఇంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రులలో సఖి సెంటర్లను ఏర్పాటు చేసింది.

భారతదేశంలోని 28 రాష్ట్రాలలో 186 సఖి కేంద్రాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహిస్తుండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక భిన్నమైన ఆచరణకు శ్రీకారం చుడుతూ, స్త్రీల దృక్పథంతో పనిచేస్తున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలను ఎంపిక చేసి సఖి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించడం జరిగింది. కేంద్రపాలిత ప్రాంతాల్లో కూడా ఏర్పాటయ్యాయి. మరో 150 కొత్త సఖి కేంద్రాలు దేశమంతటా ఏర్పాటు కాబోతున్నాయి. దీనికనుగుణంగా తెలంగాణ పాత 9 జిల్లాలలో మహిళా శిశు అభివృద్ధి శాఖ మరియు స్వచ్ఛంద సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో నవంబర్, 2017 నుండి నూతన సఖి కేంద్రాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాలుగా స్త్రీలు, బాలికల హక్కుల కోసం పనిచేస్తున్న భూమిక ఉమెన్స్ కలెక్టివ్, కరీంనగర్ సఖి కేంద్ర నిర్వహణ బాధ్యతలు స్వీకరించింది. టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) స్వచ్ఛంద సంస్థల ఎంపిక, సిబ్బంది శక్తి సామర్థ్యాల పెంపు అంశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖతో ఒప్పందం చేసుకున్నది.

ప్రస్తుత సమాజంలో స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింసల నుండి రక్షణ కల్పించడానికి, వారికి అవసరమైన అన్ని సహాయాలను అందించడానికి సఖి సెంటర్ కృషి చేస్తుంది. గృహ హింస, పనిచేసే చోట లైంగిక వేధింపులు, స్త్రీలు, పిల్లల అక్రమ రవాణా, విద్యా సంస్థలలో లైంగిక వేధింపులు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు మొదలైన హింసల నుండి రక్షణ కల్పించడం వారికి అవసరమైన సమస్త సహాయాలను ఒకేచోటు నుండి అందించడం సఖి సెంటర్ ప్రత్యేకత. హఠాత్తుగా కట్టుబట్టలతో ఇళ్ళ నుండి బయటికి వచ్చేసిన బాధిత స్త్రీల కోసం తాత్కాలిక వసతి, వారికవసరమైన వైద్య

సేవలు, వారి తరుపున కేసులు నమోదు, పరిహారం, FIR చేయించడం లాంటి సదుపాయాలను బాధిత స్త్రీలకు అందించి, వారు ఎదుర్కొంటున్న హింసల నుండి రక్షణ కల్పించడమే సఖి సెంటర్ ప్రధాన ఉద్దేశ్యం.

ఈ సేవలనన్నింటిని అందించడానికి సఖి సెంటర్లో పూర్తి స్థాయి సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారు. ఒకసారి బాధిత స్త్రీ సఖి సెంటర్‌కి వస్తే, సఖి సెంటర్ అన్ని వేళలలోను ఆమెకు తోడుగా ఉంటుంది. సెంటర్ నిర్వహణకు గాను సెంటర్ అడ్మినిస్ట్రేటర్, న్యాయ పరమైన సలహాలు ఇవ్వడానికి లీగల్ కౌన్సిలర్, మానసిక స్థైర్యాన్ని, ధైర్యాన్ని ఇవ్వడానికి సోషల్ కౌన్సిలర్, వైద్య సేవలందించడానికి పారా మెడికల్ సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండటం సఖి సెంటర్ ప్రత్యేకత. మొత్తంగా 19 మంది సిబ్బంది ఉంటారు. అలాగే ఆపదలో ఉన్న మహిళల్ని ఆదుకోవడానికి, రక్షించడానికి వాహనం కూడా అందుబాటులో ఉంటుంది.

కరీంనగర్‌లో నివసించే మహిళలు తమ జీవితాల్లో ఏ రోజైన, ఎలాంటి హింసకైనా లోనైతే సఖి సెంటర్‌ని సందర్శించాల్సిందిగా కోరుతున్నాం. మౌనంగా హింసలను భరించకుండా అందుబాటులో ఉన్న సహాయ సంస్థలను సంప్రదించాలని, ముఖ్యంగా సఖి సెంటర్‌ని సందర్శించాలని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరుతున్నాం. సఖి మీ నేస్తం – 24 గంటలు మీకోసం పనిచేస్తుంది.

"హింసలేని జీవితం కోసం సందర్శించండి సఖి సెంటర్"

**సఖి కేంద్రం చిరునామా :-**

**సఖి కేంద్రం / వన్ స్టాప్ సెంటర్**

ఇ.నెం. 2-3-139, రాఘవేంద్ర మెస్ రోడ్, పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర,
ముకరంపుర, కరీంనగర్. ఫోన్ : 0878-2244644, సెల్: 6302710701
E-mail : sakhicentrekarimnagar@gmail.com

**సఖి సెంటర్,** రాజన్న సిరిసిల్ల,
ఇంటి నెం. 6-6-125/బి/4, పద్మనాయక ఫంక్షన్ హాల్ ఎదురుగా,
విద్యానగర్, రాజన్నసిరిసిల్లా – 505301.
ఫోన్ నం: 08723 295181, సెల్ : 9441495181
E-mail : sanchisiricilla@gmail.com

# సఖి - వన్ స్టాప్ సెంటర్ వివరాలు

## తెలంగాణ

1. సఖి సెంటర్, ఆదిలాబాద్
ఇ.నం. 14-102/1, ఇండోర్ స్టేడియం ప్రక్కన
లేబర్ ఆఫీస్ పైన, కైలాసనగర్,
ఆదిలాబాద్ - 504 001 ఫోన్ : 0832-223272

2. సఖి సెంటర్, కరీంనగర్
ఇ.నం. 2-9-139, ముకరంపుర, శ్రీ హనుమాన్ టెంపుల్ రోడ్,
పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర, కరీంనగర్ - 505 001.
ఫోన్: 0878 - 2244644

3. సఖి - భరోసా సెంటర్, ఖమ్మం
ఇ.నం. 6-3-8, జెడ్.పి.సెంటర్, జమ్మిబండ ఏరియా,
సిద్దార్థ హాస్పిటల్ ఎదురుగా, ఖమ్మం - 507 001.
ఫోన్ : 08742-298234

4. సఖి సెంటర్, మహబూబ్‌నగర్
ఇ.నం. 7-4-40/18, చంద్ర హాస్పిటల్ ఎదురుగా
వెంకటేశ్వర కాలనీ, సత్యసాయి లైన్,
మహబూబ్‌నగర్ - 509 001
ఫోన్ : 08542 - 273181

5. సఖి సెంటర్, నల్గొండ
AEPWD, R & B బిల్డింగ్,
ప్రకాశం బజార్, నల్గొండ - 508 001
ఫోన్ : 08682 - 234088

6. సఖి వన్‌స్టాప్ సెంటర్, నిజామాబాద్
గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వెనుక,
(గవర్నమెంట్ జనరల్ హస్పిటల్ స్థలంలో)
నిజామాబాద్ - 503 001
ఫోన్ : 08462 - 225181

7. సఖి సెంటర్, రంగారెడ్డి
ఇ.నం. 5-5-109, ఫ్లాట్ నం. 177, వనస్థలిపురం,
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500 070
(Max మాల్ ఎదురుగా) ఫోన్ : 040 - 29800821

8. సఖి సెంటర్, సంగారెడ్డి
ఇ.నం. 9-91/6, రోడ్ నం. 3, విద్యానగర్ కాలనీ,
పోతిరెడ్డిపల్లి దగ్గరలో, జెడ్‌పి హైస్కూల్,
సంగారెడ్డి - 502295 ఫోన్ : 8499844552

9. సఖి సెంటర్, వరంగల్
ఇ.నం. 2-7-66, ఎక్సైజ్ కాలనీ,
హన్మకొండ, వరంగల్ - 506 001. ఫోన్ : 0870 - 2452112

10. సఖి సెంటర్, మంచిర్యాల
కెరాఫ్ నకరి కొమ్ముల అనసూయ,
ఇంటి.నెం. 7-100, ఐబి రోడ్, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా,
లడ్డా కాంప్లెక్స్ ప్రక్కన, మంచిర్యాల-504208. తెలంగాణ.
ఫోన్ : 8736250181, 9652451029

11. సఖి సెంటర్, కామారెడ్డి
ఇ.నం. 1-5-442, ఆర్.ఆర్.రామారెడ్డి రోడ్,
వైష్ణవి హస్పిటల్ ఎదురుగా, కామారెడ్డి-503110.
కామారెడ్డి జిల్లా, తెలంగాణ
ఫోన్: 8341228720, 8468223232

12. సఖిసెంటర్ - భద్రాద్రి కొత్త గూడెం
క్వార్టర్ నెం. డెట్ సి1 మరియు సి2 ఎస్‌సిసిఎల్, క్వార్టర్స్,
బాబు కంపెనీ, కొత్తగూడెం జిల్లా - 507 101. తెలంగాణ.
ఫోన్ : 8744248222, 9985875566

13. సఖి సెంటర్, జనగాం
ఎమ్.సి.హెచ్, 2వ ఫ్లోర్,
చంపక్ హిల్స్, జనగాం జిల్లా - 506 167.
ఫోన్ : 8639657153, 9347186918

14. సఖి సెంటర్, నాగర్ కర్నూల్
ఇంటి.నెం.8-5, జమ-యి మసీదు, చెరువు రోడ్,
నాగర్ కర్నూల్ - 509 209. తెలంగాణ.
ఫోన్ : 85402 98000, 9494631248

15. సఖి సెంటర్, జగిత్యాల
శ్రీరాం చౌరస్తా దగ్గర, ఉమెన్స్ డిగ్రీ మరియు పి.జి.కాలేజ్, సంతోష్‌నగర్.
జగిత్యాల-505 327, తెలంగాణ.
ఫోన్ : 90005 75774, 87242 95235

16. సఖి సెంటర్, మేడ్చల్
ప్లాట్ నెం. 93, ఇంటినెం. 37-10/9/3, డిఫెన్స్ కాలని,
సైనిక్‌పురి, మేడ్చల్ - 500 094.
మల్కాజ్‌గిరి తెలంగాణ.
ఫోన్ నెం. 040-27115144, 9959215212

17. సఖి సెంటర్, హైదరాబాద్.
ఇంటి నెం.9-1-127,
ఒకటి మరియు మూడవ అంతస్థు,
మాధవ్ నర్సింగ్ హెూంలైన్,
ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్ - 500 003.
ఫోన్ : 040 - 27714881, 63050 08913.

18. సఖి సెంటర్, ములుగు
ఇంటి నెం. 6-68/1, కె.కె నగర్,
మెయిన్ రోడ్ దగ్గర, ములుగు పోస్ట్,
ములుగు జిల్లా - 506 343
ఫోన్ నెం. 96184 14343, 78935 44115

19. సఖి సెంటర్, నిర్మల్
ఇంటి నెం. 5-13-124/56,
ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు ఎదురుగా,
సరస్వతి నగర్, నిర్మల్ - 504 106.
ఫోన్ నెం. 8500 54181, 9959271856.

20. సఖి సెంటర్, సిద్ధిపేట,
పాత ఎమ్.సి.హెచ్ బిల్డింగ్,
మొదటి అంతస్థు, బురుజు దగ్గర, సిద్ధిపేట జిల్లా,
తెలంగాణ. ఫోన్ నెం. 08457 229108, 7702708905

21. సఖి సెంటర్, వికారాబాద్
ఇంటి నెం. 4-1-208, న్యూ గాంధీ గంజ్,
ఫోన్ నెం. 08416295344, 9553300644

22. సఖి సెంటర్, నల్గొండ
ఎఇపిడబ్ల్యూడి, ఆర్ అండ్ బి బిల్డింగ్,
ప్రకాశం బజార్, ఓల్డ్ ఎజెసి బిల్డింగ్,
నల్గొండ - 508 001.
తెలంగాణ. ఫోన్ నెం. 99593 49854

23. సఖి సెంటర్, వనపర్తి
ఇంటి నెం: 39-113,
బండారు నగర్, వనపర్తి - 509 103.
ఫోన్ నెం. 08545 233441, 81211 18090

24. సఖి సెంటర్, సూర్యాపేట
కమ్యూనిటీ హాల్, హౌజింగ్ బోర్డ్ కాలని,
ఎమ్.పి.డి.ఒ ఆఫీస్ ఎదురుగా, జమ్మిగడ్డ,
సూర్యాపేట జిల్లా, తెలంగాణ.
ఫోన్ నెం. 08684-254555, 9440977022.

25. సఖి సెంటర్, పెద్దపల్లి
ఇంటి నెం. 1-198, ఎస్.ఆర్.ఎస్.పి. కాంప్,
కొత్త కలెక్టరేట్ బిల్డింగ్ ఎదురుగా, పెద్దపల్లి.
ఫోన్ నెం. 08728-224224, 9440958067

26. సఖి సెంటర్, జోగులాంబ గద్వాల్
ఇంటి నెం. 1-3-75/5/6,
సుంకాలమ్మ మెట్టు, జోగులాంబ గద్వాల - 509125.
ఫోన్ - 08546272250, 9989077301

27. సఖి సెంటర్, మహబూబాబాద్
ఇంటి నెం. 6-2-85/1, మూడవ లైన్,
కాబిన్ రోడ్, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ.
ఫోన్ నెం. 9397677770, 9100792105

28. సఖి సెంటర్, మెదక్
ఇంటి నెం. 1-12-24/ఎ/163,
ఇందిర పురి కాలనీ, రోడ్ నెం.1
ఎమ్.జి.ఎమ్ పార్క్ ఎదురుగా, మెదక్ - 502110.

29. సఖి సెంటర్, నారాయణ్‌పేట్
ఫ్లాట్ నెం. 130, శ్రీనివాసా కాలనీ,
అమృత సాయి గుడి దగ్గర, నారాయణపేట - 509210

30. సఖి సెంటర్, యాదాద్రి భువనగిరి
ఇంటి నెం. ఎల్.ఐ.జి-1-208, 5-2-79, ఎ.పి.హెచ్.బి.కాలనీ,
భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా.

31. సఖి సెంటర్, జయశంకర్ భూపాల్‌పల్లి,
ఇంటి నెం. 8-143/3, ఎల్.బి.నగర్, ఆర్టీసి బస్‌స్టాండ్ ఎదురుగా,
మండల్/విలేజ్, భూపాలపల్లి-506169.

32. సఖి సెంటర్, కొమురం భీం అసిఫాబాద్
ఓల్డ్ ఆర్.టి.ఓ ఆఫీస్ ప్రక్కన, మెయిన్ రోడ్,
కె.బి. అసిఫాబాద్ - 504293.

33. సఖి సెంటర్, రాజన్న సిరిసిల్ల,
ఇంటి నెం. 6-6-125/బి/4,
పద్మనాయక ఫంక్షన్ హాల్ ఎదురుగా,
విద్యానగర్, రాజన్నసిరిసిల్లా - 505301.

34. సఖి సెంటర్, వరంగల్ రూరల్
ఇంటి నెం. 6-21, సాయినగర్,
పాకాల్ రోడ్, నర్సన్నపేట,
వరంగల్ రూరల్.

# ఆంధ్రప్రదేశ్

**1.** సఖి వన్‌స్టాప్ సెంటర్, విజయవాడ
మలేరియా హాస్పిటల్,
షేక్ రాజా సాహెబ్ మునిసిపల్ మెటర్నటీ హాస్పిటల్,
కొత్తపేట, విజయవాడ.కృష్ణా జిల్లా.
ఫోన్ : 0866 – 2566589

2. సఖి వన్‌స్టాప్ సెంటర్, చిత్తూరు
గవర్నమెంట్ హస్పిటల్, చిత్తూరు.
ఫోన్ : 08572 – 232444

3. సఖి వన్‌స్టాప్ సెంటర్, శ్రీకాకుళం
రిమ్స్ – జనరల్ హాస్పిటల్
7వ వార్డు, బలగ, శ్రీకాకుళం – 532001
ఫోన్ : 08942 – 278966

4. సఖి వన్‌స్టాప్ సెంటర్, అనంతరపురం
రూ. నెం. 12 & 13, ట్రామా కేర్, మేడపైన
ఎమర్జెన్సీ సెంటర్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్
అనంతపురం – 515 001, ఫోన్ : 08554 – 222205

5. సఖి వన్‌స్టాప్ సెంటర్, కర్నూల్
రూ. నెం. 214 (మేడపైన), ఎన్.టి.ఆర్. వైద్య సేవా కార్యాలయం
గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కర్నూలు – 581 002
ఫోన్ : 08518 – 255057

6. సఖి వన్‌స్టాప్ సెంటర్, కడప
2వ అంతస్తు, ఓ.పి. బ్లాక్, 2వ అంతస్థు,
ఆడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ దగ్గర, న్యూరిమ్స్ జనరల్ హాస్పిటల్
కడప – 516 001 ఫోన్ : 08562 – 225602

7. సఖి వన్‌స్టాప్ సెంటర్, తూర్పు గోదావరి
వెటర్నరీ హాస్పిటల్, సిటీ ఇన్ హొటల్ ఎదురుగా,

టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర, రామారావు పేట,
కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా - 533 004
ఫోన్ : 0884 - 2380181

8. సఖి వన్‌స్టాప్ సెంటర్, నెల్లూరు
డి.ఎస్.ఆర్. గవర్నమెంట్ హాస్పిటల్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఫోన్ : 0861 - 2347990

9. సఖి వన్‌స్టాప్ సెంటర్, గుంటూరు
మహిళా ప్రాంగణం, కలెక్టర్ బంగ్లా ప్రక్కన,
జిల్లా పరిషత్ ఎదురుగా
గుంటూరు. ఫోన్ : 0863 - 2233525

10. సఖి వన్‌స్టాప్ సెంటర్, విశాఖపట్నం
కింగ్ జార్జ్ హాస్పిటల్, మెటర్నటీ హాస్పిటల్
గ్రౌండ్ ఫ్లోర్, కలెక్టర్ ఆఫీస్ దగ్గర
విశాఖపట్నం ఫోన్ : 0891-2564575

11. సఖి వన్‌స్టాప్ సెంటర్, విజయనగరం
డి.వి.సెల్, 29వ వార్డు దగ్గర, మహరాజా జిల్లా ఆసుపత్రి
విజయనగరం - 535003.
ఫోన్ : 08922-277986

12. సఖి వన్‌స్టాప్ సెంటర్, ఒంగోలు
వార్డు నెం. 211, రెండవ అంతస్తు
రిమ్స్ హాస్పిటల్, ఒంగోలు. ఫోన్ : 08592 - 284506

13. సఖి వన్‌స్టాప్ సెంటర్, పశ్చిమ గోదావరి
డి.వి.సెల్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్
ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా ఫోన్ : 08812-223218

# స్వధార్ హోమ్‌ల వివరాలు

| సంస్థ పేరు మరియు అడ్రస్ | వ్యక్తిపేరు, ఫోన్ నం. |
|---|---|
| **1. కరీంనగర్** | |
| **ప్రకృతి ఎన్విరాన్‌మెంటల్ సొసైటి**<br>కమాన్ చౌరస్తా, అశోక్‌నగర్,<br>కరీంనగర్ జిల్లా. తెలంగాణా.<br>ఇ-మెయిల్ : pratrutipese@yahoo.com | **ఇందిరా రాయ్**<br>సెల్: 93969 39709<br>ఫోన్ : 0878-2240840<br>9848053830 |
| **2. వనపర్తి** | |
| **అర్బన్ మహిళా డెవలప్‌మెంట్ సొసైటి**<br>41-242, టీచర్స్ కాలనీ, వనపర్తి<br>మహబూబ్‌నగర్ జిల్లా - 509103<br>ఇ-మెయిల్: umds2581@gmail.com | **విజయలక్ష్మి**<br>ఫోన్: 08545-231761<br>9985772252 |
| **3. ఆదిలాబాద్** | |
| **డెవలప్‌మెంట్ అసోసియేషన్ పర్ రూరల్ టాన్స్‌పర్‌మేషన్** ఇ.నెం. 2/3/60/3,<br>ఖానాపూర్, ఆదిలాబాద్ జిల్లా - 504001.<br>ఇ-మెయిల్: daotorgnarandere@gmail.com | **నరేందర్**<br>ఫోన్: 9440386001 |
| **4. సంగారెడ్డి** | |
| **శ్రీ పద్మావతి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సోసైటి**<br>ఇ.నెం. 297/1, బిడిఎల్ కాలనీ, ఎల్ఐజి,<br>రామచంద్రాపురం, సంగారెడ్డి జిల్లా<br>ఇ-మెయిల్: msperds@gmail.com | **యం. సుజాత, ప్రెసిడెంట్**<br>ఫోన్: 9908032041<br>9100185726 |
| **5. కొత్తగూడెం** | |
| **గ్రామ్ వికాస**<br>ఇ.నెం. 13/1/91/1, పియోన్ బస్తి,<br>నియర్ సింగరేణి హెడ్ ఆఫీసు, భద్రాద్రి,<br>కొత్తగూడెం జిల్లా - 507101ఇ-మెయిల్ : grama1011kmm@gmail.com | ఫోన్: 8790211011 |

## 6. నిజామాబాద్

**1. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్** — **ఎం.బి.చౌదరి**
ఇ.నెం. 6-23-674/1ఎ, — ఫోన్: 08462-220864
కెరాఫ్ శ్రీమతి కుసుమ లావణ్య, బంగారు — 9848963824
మైసమ్మ గుడి దగ్గర, గౌతమ్‌నగర్, నిజామాబాద్
ఇ-మెయిల్ : orgrido@gmail.com

**2. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్** — **ఎం.బి.చౌదరి**
ఇ.నెం. 4/2/96/1, అనీల్ టాకీసు దగ్గర — ఫోన్: 9848963824
బెలాల్ రోడ్, బోదన్ మండల్, నిజామాబాద్
ఇ-మెయిల్ : orgrido@gmail.com

## 7. ఖమ్మం

**1. గ్రామ్ వికాస** — **వి. సత్యనారాయణరెడ్డి**
ఇ.నెం. 16-31/1, విద్యానగర్ రోడ్, — ఫోన్: 08761-283011
సత్తుపల్లి, ఖమ్మం జిల్లా - 507303. — 8790873474
ఇ-మెయిల్ : gramavikas.wed.ngo@gmail.com

**2. చైతన్య మహిళా మండలి** — **కె. గురుమూర్తి**
ఇ.నెం. 10-3-202/1, మామిళ్ల గూడెం, — ఫోన్: 08742-231872,
ఖమ్మం జిల్లా - 507001. — 226946, 252346
ఇ-మెయిల్:kmmcmm72@yahoo.com — 9848183006

## 8. రంగారెడ్డి

**1. కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ట్రస్టు** — **సి. పద్మావతి, ఇంచార్జ్**
మహిళా మరియు వికాస కేంద్రం, హైదర్‌షాకోట్ల, — ఫోన్: 9391011282
లంగర్‌హౌస్, గోల్కొండ, హైదరాబాద్. — శ్రీనివాస్‌రావు
ఇ-మెయిల్:kgnmthyde@yahoo.com — 9393667141
kgrmtrusthyd@gmail.com — 04-20021419, 24191419

**2. హైదరాబాద్ జిల్లా మహిళా మండలాల సమాఖ్య** — **శ్రీ లక్ష్మి**
ప్లాట్ నం: 409, సత్యసాయి, అపార్టుమెంట్స్, — ఫోన్: 74842557716
శ్రీనివాసనగర్ (ఈస్ట్) అమీర్‌పేట, — 9391138396
హైదరాబాదు - 500 038

| 9. మేడ్చల్ | |
|---|---|
| **1. పీపుల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ యాక్షన్‌ఫర్ కమ్యూనిటి ఎడ్యుకేషన్** ఇ.నెం. 10-98/7, ప్లాట్ నం.: 30 & 31,ఆర్.కె.నరగ్, ఫీర్జాదిగూడ, ఘట్‌కేసర్, ఉప్పల్, రంగారెడ్డి జిల్లా - 500 039. ఇ-మెయిల్: peacewomen93@gmail.com | **వై. నాగమల్లేశ్వరి** |
| **2. సొసైటి ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రీహెబిలిటేషన్**, ఇ.నెం. 1-121/54 & 55, నాచారం వార్డ్, రంగారెడ్డి జిల్లా ఇ-మెయిల్ : srdrhyd@aol.com | **సిహెచ్ మల్లేశ్వరి, సెక్రటరీ** ఫోన్: 040-27004448 8008010055 |
| **3. హైదరాబాద్ సిటి విమెన్స్ కౌన్సిల్** ప్లాట్ నం: 9. ఇ.నెం. 3-2-37/8/ఎ/3, శ్రీనగర్ కానలీ, ఓల్డ్ రామంతపూర్, ఉప్పల్, రంగారెడ్డి జిల్లా. ఇ-మెయిల్:hcwwc@gmail.com | **బి. అనసూయ** ఫోన్: 040-27171818 8008991492 |
| **10. వరంగల్ (అర్బన్)** | |
| **1. ప్రగతి సేవా సమితి** ఇ.నెం. 2-5-898, సర్క్యూట్ హౌస్, హన్మకొండ - 1. వరంగల్ జిల్లా - 506001. ఇ-మెయిల్:hcwwc@gmail.com | **జి. జాన్ -9848098732** సంతోష్ -9391994000 0870-2550659 2540851, 2555416 ఫ్యాక్స్:0870-2540979 |
| **2. ఆల్ ఇండియా విమెన్స్ కాన్ఫరెన్స్** ఇ.నెం. 5-8-170, కిషన్‌పుర, లష్కర్ బజార్ హన్మకొండ, వరంగల్ జిల్లా ఇ-మెయిల్:president.hnkbr@gmail.com | **శ్రీమతి ప్రభావతి** ఫోన్: 8309523143 |
| **3. ఇండియన్ సోషల్ సర్వీస్** ఇ.నెం. 11-29-55, 2యద బ్యాంక్ కాలనీ, పృద్వినగర్, వరంగల్ - 506 002. ఇ-మెయిల్:ippng.org@gmail.com | **శ్రీ బాలరాజు** ఫోన్: 9849404864 |

| | |
|---|---|
| **4. ప్రియదర్శిని మహిళా మండలి**<br>ఇ.నెం. 17-3-99/1, సీతారామస్వామి<br>గుడి ప్రక్కన, కరీమాబాద్, వరంగల్ జిల్లా<br>ఇ-మెయిల్:goudaramadevi@gmail.com | **రమాదేవి**<br>ఫోన్: 9849317837 |
| **5. శ్రీ భవాని మహిళా మండలి**<br>ఇ.నెం. 11-11-94/3/4, బాంబేమల్వ<br>కాపౌండ్, శ్యామ్‌లాల్ బిల్డింగ్, బేగంపేట్,<br>హైదరాబాద్ - 500016<br>ఇ-మెయిల్:sribhavanimahilamandali@gmail.com | **ఎం. కళావతి, ప్రెసిడెంట్**<br>ఫోన్: 9347254899<br>9391375520<br>9704930486 |
| **11. హైదరాబాద్** | |
| **రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి**<br>ఇ.నెం. 12-13-614, శ్రీ సాయి నివాస్<br>స్ట్రీట్, లైన్ నం. 1, నాగార్జున నగర్,<br>అండాల్ స్వీట్ షాప్ దగ్గర,తార్నాక.<br>సికింద్రాబాద్, హైదరాబాద్ - 17<br>ఇ-మెయిల్:rdstnkhyd@yahoo.com | **కె. రంగనాయకమ్మ**<br>ప్రెసిడెంట్<br>9949422440<br>040- 27018042 |

# ట్రాఫికింగ్ బాధిత స్త్రీల కోసం నడుస్తున్న ఉజ్వల హోమ్స్

| | |
|---|---|
| **1. మేడ్చల్ జిల్లా** | |
| **1. పీపుల్ ఎన్విరాన్‌మెంటల్ యాక్షన్ ఫర్ కమ్యూనిటి ఎడ్యుకేషన్ (PEACE)**<br>ఇ.నెం: 2-4-123/5/బి, పద్మావతి కాలనీ,<br>చర్చిరోడ్, ఉప్పల్, మేడ్చల్ జిల్లా.<br>ఇ-మెయిల్ : peacewomen93@gmail.com | ఫోన్: 040-27209771<br>ఫోన్ : 9490422676 |

| | |
|---|---|
| **2. ఉజ్వల, చిలకానగర్**<br>స్వరూపనగర్, కొత్త వెంకటేశ్వర స్వామి గుడి,<br>ఉప్పల్ రోడ్, రంగారెడ్డి జిల్లా | **జి.వి.ఎల్. అనురాధ**<br>ఫోన్ : 94907125771<br>8790653043 |
| **2. ఖమ్మం జిల్లా** | |
| **గ్రామ్ నివాస్**<br>ఇ.నెం. 16/31/1, విద్యానగర్ రోడ్,<br>సత్తుపల్లి, ఖమ్మం జిల్లా - 507303.<br>08742-252586<br>ఇ-మెయిల్: grama1011kmm@gmail.com | 7-2-110, ద్వారకానగర్,<br>ఖమ్మం జిల్లా<br>8790873474 |
| **3. వనపర్తి జిల్లా** | |
| **అర్బన్ మహిళా డెవలప్‌మెంట్ సొసైటి**<br>ఇ.నెం.41-241/1, టీచర్స్‌కాలనీ, వనపర్తి,<br>టౌన్ & మండల్, మహబూబ్‌నగర్ జిల్లా<br>ఇ-మెయిల్: umds.2581@yahoo.com | **కె. విజయలక్ష్మి**<br>ఫోన్: 99857722521<br>08545-231761 |
| **4. నల్గొండ జిల్లా** | |
| **శ్రీ శివప్రియ అకాడెమి**<br>ఇ.నెం. 5-4-191/1, బి.ఎస్.కాంప్లెక్స్,<br>కలెక్టరేట్ ఎదురుగా, ప్రకాశం బజార్,<br>నల్గొండ జిల్లా, తెలంగాణ.<br>ఇ-మెయిల్: srisiwea14@gmail.com | **వెంకటా రెడ్డి**<br>ఫోన్: 9494990555<br>9010295555<br>08682-231999 |
| **5. రంగారెడ్డి జిల్లా** | |
| **కస్తూర్బా గాంధి నేషనల్ మెమొరియల్ ట్రస్ట్**<br>**మహిళా మరియు వికాస కేంద్రం,** హైదర్‌షాకోట్ల,<br>లింగల్ హౌస్, గోల్గొండ పోస్ట్,<br>హైదరాబాద్ - 040-20021419, 2419418<br>ఇ-మెయిల్ : kynmthyd@yahoo.com<br>kgnmtousthyd@gmail.com | **సి. పద్మావతి**<br>ఫోన్: 9391011282<br>శ్రీనివాస్‌రావు<br>ఫోన్: 9393667141 |

# 181-మహిళా హెల్ప్‌లైన్

తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో, GVK-EMRI టెక్నికల్ సహకారంతో, మహిళా రక్షణ మరియు భద్రత ముఖ్యమైన ఉద్దేశ్యంగా ఈ హెల్ప్‌లైన్ పని చేస్తుంది.

ఇందులో 24/7 గంటలు మరియు 365 రోజులు సేవలు అందుబాటులో ఉంటాయి. మానసిక హింస, శారీరక హింస, లైంగిక హింస, గృహ హింస, వరకట్న వేధింపులు, ఆత్మహత్య ధోరణులు, కళాశాలల్లో ర్యాగింగ్ మహిళల అక్రమ రవాణాకి సంబంధించిన కాల్స్ వస్తాయి.

పై సమస్యలకు గురవుతున్న మహిళలు 181 మహిళా హెూల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి వారి సమస్యలను వివరించి, తగు కౌన్సిలింగ్ మరియు సలహాలను పొందవచ్చు. వారిని సంబంధిత జిల్లా సఖి కేంద్రంకు కనెక్ట్ చేస్తారు.

# చైల్డ్ లైన్ - 1098

చైల్డ్‌లైన్ ఇండియా పౌండేషన్ ద్వారా, జాతీయ స్త్రీ శిశు మహిళాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఇది 24 గం॥ల టోల్ ఫ్రీ నంబరు. ఇది ప్రస్తుతం 594 పట్టణాలు మరియు జిల్లాలు, 1047 భాగస్వామ్య స్వచ్ఛంధ సంస్థలు, 132 Child Help Desks రైల్వే స్టేషన్స్‌లో మరియు 80% భారత భూభాగంలో పని చేస్తుంది.

ఇది 24/7 గంటలు 365 రోజులు పని చేస్తుంది. ఇది సమస్యల్లో ఉన్న బాలబాలికల ఉచిత అత్యవసర ఫోన్ సదుపాయం. Call రిసీవ్ చేసుకున్న 60 ని॥ల లోపు ఆపదలో ఉన్న బాలబాలికల వద్దకు Rescue Team చేరుకొని వారి సమస్యను పరిష్కరిస్తారు. బాలబాలికల సమస్య ఆధారంగా తాత్కాలిక మరియు శాశ్వత వసతి సదుపాయం కల్పిస్తారు.

చైల్డ్‌లైన్ వారు బాల బాలికల సమస్యల పరిష్కారానికి వివిధ భాగస్వాములు (stake holders)తో అనగా పోలీస్ బాల బాలికల సంరక్షణ సంస్థలు, సామాజిక కార్యకర్తలు, కౌన్సిలర్స్ బాలల హక్కుల సంఘాలు, Child Welfare Committee తో కలిసి బాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

# భరోసా సెంటర్

హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యం నడుస్తున్న భరోసా సెంటర్ హింసను ఎదుర్కొంటున్న మహిళలు మరియు బాలబాలికల కొరకు సత్వర న్యాయం అందించే దిశగా పని చేస్తుంది.

కుటుంబం, సమాజం మరియు పని ప్రదేశాలలో వేధింపులు, హింస అనగా శారీరక హింస, లైంగిక హింస, పరువు, నేరాలు, మానసిక హింస, అత్యాచారం, ఆర్థిక దోపిడి, గృహ హింసను ఎదుర్కొంటున్న మహిళలు, బాలల కోసం పని చేస్తుంది.

**సదుపాయాలు:** కౌన్సిలింగ్, అత్యవసర సహాయం, వైద్య సదుపాయం న్యాయ సలహాలు, పోలీస్ సహకారం, తాత్కాలిక వసతి అందించబడుతాయి.

**Address: Hyderabad**

BHAROSA Support Center for Woman and Children

Ground Floor, HACA Bhavan, Saifabad, Hyderabad,
Ph: 040-27852500, 27852355

**Cyberabad :** Cyberabad Commissionarate, Gachibowli.

Ph: 7013216438

# అంకురం సపోర్ట్ సెంటర్

ఈ సపోర్టు సెంటర్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తుంది. దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్స్ నుండి, గృహ హింస కేసులు, ప్రేమ మోసాల కేసులు, షీ టీమ్స్ కేసులు కౌన్సిలింగ్ నిమిత్తం అంకురం సపోర్టు సెంటర్‌కు పంపిస్తారు.

ఇక్కడ బాధితురాలి సమస్యను అనుసరించి తగిన కౌన్సిలింగ్ ఇచ్చి, సమస్య పరిష్కారానికి తగిన సలహాలు, సూచనలు ఇస్తారు.

Contact No. : 040-27853944

Kushaiguda Police Station

# తెలంగాణాలో షీటీమ్స్
# మహిళలకు, బాలికలకు అందించే సేవలు

మార్కెట్లు, స్కూళ్ళు, కాలేజ్‌లు, గుళ్ళు లాంటి రద్దీ ప్రదేశాల్లో ఎదురయ్యే వేధింపుల నిరోధానికి తెలంగాణ పోలీసులు ఆధ్వర్యంలో షీటీమ్స్ నడుస్తున్నాయి. సాధారణ దుస్తుల్లో బహిరంగ ప్రదేశాల్లో తిరుగుతూ ఆకతాయిల ఆట కట్టిస్తారు.

- ఉద్దేశ్యపూర్వకంగా యువకులు గుంపులుగా నిలబడి కబుర్లు చెప్పుకుంటూ కాలనీలో బస్తీల్లో స్త్రీలకు లేదా బాలికలకు ఇబ్బందులు కల్గిస్తున్నా.
- ఫోన్ నెంబర్ ఇవ్వమని, అడ్రస్ చెప్పమని మహిళలను ఆడపిల్లలను పదేపదే సతాయించినా.
- వారి అనుమతి లేకుండా వారి ఫోటోస్ తీసినా
- సైగలు చేయటం, కామెంట్స్ చేయటం
- ప్రేమ పేరుతో ఆమెకి ఇష్టం లేకున్నా వెంటబడినా
- మహిళలు, బాలికల పట్ల మెగవాళ్ళు ఎవరైనా అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించినా, మాట్లాడినా

వారిపై కంప్లైంట్ రిజిష్టర్ చేసి కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుంది. ప్రవర్తన మార్చుకోకుండా మళ్ళీ అదే నేరం చేస్తే వారిపై కేస్‌బుక్ చేసి చట్ట ప్రకారం చర్య తీసుకుంటారు. అంతే కాకుండా షీ–టీమ్స్ నగరంలోని బస్తీలలో, గ్రామాల్లో మీటింగ్‌లు పెట్టి జెండర్ సెన్సిటివిటిని పెంపొందించే పని చేస్తున్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవటం బాలికలు ఉన్నత చదువులు చదివే దిశగా వారిని ప్రోత్సహిస్తున్నారు. స్త్రీల పట్ల సమాజంలో ఉన్న చిన్నచూపు పోగొట్టి స్త్రీలు తమ హక్కులను స్వేచ్ఛగా అనుభవించే వాతావరణాన్ని కల్గించేందుకు వివిధ కార్యక్రమాల ద్వారా కృషి చేస్తున్నారు.

**షీ టీమ్స్ సెల్ నెంబర్స్:**

రాచకొండ – 9490617111; సైబరాబాద్ – 9490617444;
హైదరాబాద్ – 9490616555

# వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ కోసం జరిగే "మానవ అక్రమ రవాణా" కేసులను పరిశోధించే పోలీసు అధికారులకు ప్రామాణిక మార్గదర్శకాలు

## వ్యాపార లైంగిక దోపిడీ కోసం చేసే బాలల అక్రమ రవాణాలో వివిధ కోణాలు

మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థాగతమైన నేరం. ఇందులో మానవులను ఎలాంటి దోపిడీ కోసం కొనుగోలు చేయడం లేదా విక్రయించడం జరుగుతుందో ముందుగా అర్థం చేసుకోవాలి. మానవ అక్రమ రవాణా ముఖ్యంగా వ్యాపార లైంగిక దోపిడీ కోసం, ఇళ్ళలో పనిచేయించుకోవడానికి లేదా వెట్టి చాకిరీ చేయించుకోవడానికి, దత్తత చేసుకోవడానికి, నగ్న చిత్రాలు తీసేందుకు, భిక్షాటన చేయించి సొమ్ము చేసుకునేందుకు, అవయవాలను దొంగిలించేందుకు లేదా వేరే ఇతర ప్రయోజనాల కోసం జరుగుతుంది. ఇందులో వ్యాపార లైంగిక దోపిడీలో లైంగిక వాంఛలు సంతృప్తి పరచడం కోసం జరిగే అక్రమ రవాణా కీలకమైనది. లైంగిక వాంఛ తీర్చుకోవడం అనే డిమాండ్‌ను తట్టుకునేందుకు బాలలు లేదా మహిళలను సరఫరా చేయడం అనే ప్రక్రియ భాగమై వుంది. అంటే వ్యాపార లైంగిక దోపిడీ (కమర్షియల్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ – CSE) వెనక డిమాండ్ / సరఫరా సూత్రం ప్రధానం, అంటే వినియోగదారుడి నుంచి డిమాండ్ ఉంటేనే వస్తు సరఫరా జరుగుతుంది లేకుంటే నిలిచిపోతుంది. ఈ వినియోగదారుడి డిమాండ్ తీర్చేందుకు పలువురు నేరస్తులు రంగంలోకి దిగి అమ్మాయిలను లొంగదీసుకుని, రవాణా చేసి వ్యభిచార గృహాలకు చేర్చి వారిని తార్చుతూ ఉంటారు. ఆ విధంగా ఈ కేసుల్లో వ్యవస్థీకృతమైన నేరస్థుల ముఠా తయారవుతుంది. అందువల్ల ముందుగా డిమాండును అరికట్టవలసి ఉంది.

ఈ నేరస్థుల జాబితాలో ముందుగా నియామకుడు, విటుడు లేక కొనుగోలుదారుడు, విక్రేత, రవాణాదారుడు, బ్రోతల్ ఓనర్ (వ్యభిచారగృహ యజమాని), రుణదాత (ఈ వ్యాపారం కొనసాగేందుకు ఆర్థిక సహాయం

చేసేవాడు), ఫైనాన్షియల్‌తో పాటుగా ఈ నేరంలో పాల్గొనే వ్యక్తులందరూ ఉంటారు. ఒక అమ్మాయిని గుర్తించి వినియోగదారుడికి చేర్చేవరకు ఈ నేర ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. అంతవరకూ ఆ అమ్మాయిని వివిధ స్థాయిలోని వ్యక్తులు, వివిధ రూపాలలో దోచుకుంటూనే ఉంటారు. ఆ బాధితురాలిని రక్షించేంత వరకు ఈ దోపిడీ కొనసాగుతూనే ఉంటుంది. ఒకవేళ ఆ అమ్మాయిని రక్షించిన తర్వాత కూడా తగినవిధంగా పునరావాసం లభించకపోతే ఆమో తిరిగి అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం ఉంది.

అక్రమ రవాణాకు గురైన వ్యక్తిపై లైంగిక దోపిడీ వ్యభిచార గృహాల్లోనే గాక మసాజ్ పార్లర్, పర్యాటక కేంద్రాలు, సంరక్షణ గృహాలు లేదా పనిచేసే చోటు లేదా మరే చోటైనా జరగవచ్చు. కొన్ని సందర్భాల్లో ఇంటి పనికోసం కుదుర్చుకున్న వ్యక్తుల, ముఖ్యంగా హహిళలు, పిల్లల మీద ఆ యింటి యజమాని లేదా అతని బంధు మిత్రులు ఆకృత్యాలకు పాల్పడవచ్చు. ఇలాంటి సందర్భాల్లో లైంగిక దోపిడీతో పాటు కార్మిక చట్టాల్లోని నిబంధనలను కూడా వర్తింపజేయవచ్చు. మరికొన్ని సందర్భాల్లో ఆ మహిళ / బాలిక స్వయంగా అంగీకరించి స్వచ్ఛందంగా లొంగిపోయి పురుషుడి కామవాంఛ తీర్చినట్టు కనిపించవచ్చు. కానీ లోతుగా ప్రశ్నిస్తే ఇది బలవంతంగా అంగీకరించడమో లేక ప్రలోభాలకు లేక మోసపూరితమైన వాగ్దానాలకు లొంగిపోవడమో జరిగి ఉండవచ్చునని స్పష్టమవుతుంది. అలాంటప్పుడు అది స్వేచ్ఛాయుతమైన, సంపూర్ణమైన అంగీకారం కానేకాదు కాబట్టి "అక్రమ రవాణా" కిందికే వస్తుంది.

**వివిధ చట్టాలలోని సెక్షన్లు:**

**అక్రమ రవాణా సంఘటనలలో లైంగిక దోపిడీకి సంబంధించిన కేసులు నమోదుచేయడానికి వివిధ చట్టాల్లోని ఈ క్రింది సెక్షన్లు వర్తింపజేయవచ్చు.**

- భారత శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ - ఐపిసీ)లోని 370, 370-ఎ, 372, 373, 374, 376, 509 తదితర సెక్షన్లు.

- ఇమ్మోరల్ ట్రాఫిక్ ప్రివెన్షన్ యాక్ట్ – ఐటిపిఏ లోని 3 నుంచి 9 సెక్షన్లు అయితే ఇందులోని సెక్షన్ 8, బాధితులను మరింత బాధించే విధంగా ఉంటుంది. కాబట్టి ఈ సెక్షన్ దుర్వినియోగం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- 18 ఏళ్ళు నిండని వ్యక్తులపై లైంగిక దాడి జరిగినప్పుడు పోక్సో చట్టం కింద కేసు నమోదుచేయాలి.
- 18 ఏళ్ళు లోపు బాలలు జువనైల్ జస్టిస్ చట్టం క్రింది వస్తారు.
- ట్రాఫికింగ్ కేసులలో ఇంటర్నెట్, తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించినట్లయితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని వివిధ సెక్షన్లు వర్తింపజేయవచ్చు.
- వెట్టిచాకిరీ చేస్తున్న పనిమనుషులు లేదా బాలకార్మికులు లైంగిక దోపిడీకి గురైతే వెట్టిచాకిరీ రద్దు చట్టం (బాండెడ్ లేబర్ అబాలిషన్ యాక్ట్– బిఎల్ఏఏ), బాలకార్మిక వ్యవస్థ రద్దు చట్టం వంటి చట్టాల్లోని పలు సెక్షన్లు కూడా వర్తింపజేయవచ్చు.
- “క్రిమినల్ లా అమెండ్‌మెంట్ ఆర్డినెన్సు 1994” ప్రకారం నిందితుల అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. అయితే ఐటిపిఏతో సహా ఐపిసి నిబంధనలు వర్తింపజేసినప్పుడే ఈ ఆర్డినెన్సు నిబంధనలను చార్జిషీటులో కలపవచ్చు.
- కేసులో వాస్తవ పరిస్థితులను బట్టి, నేరపూరితమైన కుట్రలకు ప్రేరేపణ మొదలైన నేరాలకు ఇతర ఐపిసీ సెక్షన్లను కూడా వాడవచ్చు.
- నేరాలు నమోదు చేయడానికి, విచారణ చేపట్టడానికి ప్రతి పోలీసు స్టేషన్‌కు అధికారం ఉంది. అయితే ఐటిపిఏ కేసులను ప్రభుత్వం నియమించిన ప్రత్యేక పోలీస్ అధికారి మాత్రమే దర్యాప్తు చేస్తారు.

అలాంటి ప్రత్యేక పోలీస్ అధికారి బాధ్యతలు చేపట్టే వరకు డిస్ట్రిక్ మేజిస్ట్రేట్ / సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ (డిఎం/ఎస్ డిఎం) ఆదేశాల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు చేయవచ్చు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక బృందం (యాంటీ హ్యూమర్ ట్రాఫికింగ్ యూనిట్ – AHTU) అధికారులు ఏ పోలీస్ స్టేషన్ నుంచైనా ఏ దశలోనైనా ఈ కేసులను విచారణకు తీసుకోవచ్చు. తప్పిపోయిన బాలల కేసులన్నింటిని అక్రమ రవాణా కేసులుగా నమోదు చేయాలి. ఆ కేసులలో నాలుగు నెలల వరకు కూడా బాలలను గుర్తించకపోతే ఏహెచ్‌టియూ అధికారులు దర్యాప్తునకు స్వీకరించాలి. అప్పటివరకూ స్థానిక పోలీసులు వాటిపై విచారణ కొనసాగించాల్సి ఉంటుంది.

- ఒక బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన / లైంగికంగా వేధించిన / లైంగిక దోపిడీకి పాల్పడిన ఏ వ్యక్తినైనా “విటుడు / కస్టమర్”గా పరిగణించనవసరం లేదు. కాని ప్రస్తుతం పైన పేర్కొన్న, అమలులో ఉన్న చట్టాలలోని నిబంధనల ప్రకారం అతడిని ప్రధాన నిందితుడుగా విచారించాల్సిందే. కానీ మానవ అక్రమ రవాణా జరిగిన సందర్భంలో మాత్రం ఐపిసీ 370 సెక్షన్‌తో బాటు 5, 7 ఐటిపిఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాల్సి ఉంటుంది.

**భూమిక ఉమెన్స్ కలెక్టివ్**
హెచ్.ఐ.జి-2, బి.8, ఫ్లాట్.1, వాటర్ ట్యాంక్ వెనుక,
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-44.
ఫోన్: 040-27660173
ఇ-మెయిల్: bhumikahyd@gmail.com

Karl Kübel Stiftung
für Kind und Familie
german cooperation
DEUTSCHE ZUSAMMENARBEIT
BHUMIKA WOMEN'S COLLECTIVE
Helpline For Women in Distress
18004252908